Volume IV - Issue X
October 2021

UESI
తెలంగాణ

# విద్యార్థి వెలుగు



## ఓ ప్రార్థన
## సుప్రార్థన

# దైవచిత్తానుసారమైన ప్రార్థన



అహాబుకు, బయలు దేవతారాధికులకు ఆ రోజు ఘోరమైన అవమానం ఎదురైంది. పది గోత్రాల ఇశ్రాయేలు రాజ్యంలో అహాబు, ఆయన భార్య యెజెబెలు రాణి ప్రోత్సహిస్తూ వచ్చిన అబద్ధ ఆరాధనకు చావు దెబ్బ తగిలింది. బయలు మోసగాడని బట్టబయలైంది. తన ప్రవక్తలు ఉద్రేకంతో ప్రార్థిస్తూ, గెంతుతూ, రక్తం వచ్చేలా తమ శరీరాలను కోసుకుంటున్నా జీవంలేని బయలు కనీసం నిప్పు కూడా రప్పించలేకపోయాడు. మరణానికి అర్హులైన ఆ 450 మంది ప్రవక్తలను చావు నుండి కాపాడలేకపోయాడు. అయితే ఆ అబద్ధ దేవుడు ఇంకో విషయంలో కూడా ఓడిపోయాడు, ఆ ఓటమి కాసేపట్లో సంపూర్ణమౌతుంది. మూడు సంవత్సరాలకు పైగా బయలు ప్రవక్తలు తమ దేశాన్ని పట్టిపీడిస్తున్న కరువును తీసివేయమని వేడుకుంటూనే ఉన్నా బయలు మాత్రం ఏమీ చేయలేకపోయాడు. ఇంకాసేపట్లో యెహోవా ఆ కరువును తీసివేసి తానే సత్యదేవుడినని నిరూపించుకుంటాడు. 1 రాజు. 16:30–17:1; 18:1–40.

ఏలీయా ప్రవక్త అహాబు దగ్గరకు వెళ్లి "విస్తారమైన వర్షము వచ్చునట్లుగా ధ్వని పుట్టుచున్నది, నీవు పోయి భోజనము చేయుము." అని చెప్పగా ఆహాబు పశ్చాత్తాపపడలేదని, నిశ్చింతగా "భోజనము చేయబోయెను" అని తెలుస్తుంది (1 రాజు 18:41,42).

అయితే "ఏలీయా కర్మెలు పర్వతముమీదికి పోయి నేలమీద పడి ముఖము మోకాళ్లమధ్య ఉంచుకొనెను." అహాబు తన కడుపు నింపుకోవడానికి వెళ్లిపోయాడు. కానీ, ఏలియా మాత్రం పట్టుదలతో వర్షం కోసం ప్రార్థిస్తూ ఉన్నాడు. కరువు పోవాలని ఏలీయా ప్రార్థించాడని యాకోబు 5:18 చెబుతోంది. దేవుని చిత్తం నెరవేరాలని ఏలీయా ఎంతో కోరుకున్నాడని ఆయన ప్రార్థనలను బట్టి తెలుస్తోంది.

అంతకు ముందు యెహోవా ఇలా అన్నాడు: "నేను భూమి మీద వర్షము కురిపింపబోవుచున్నాను." (1 రాజు. 18:1) అంటే, ఏలీయా దేవుని చిత్తం నెరవేరాలని ప్రార్థించాడు. యేసు శిష్యులకు నేర్పించిన ప్రార్థన కూడా అలాంటిదే (మత్త. 6:9, 10). దేవుని చిత్తం నెరవేరడం గురించే ఆయన ఎక్కువగా ఆలోచించాడు. మనం ప్రార్థిస్తున్నప్పుడు కూడా, "దేవుని చిత్తానుసారముగా మనమేది అడిగినను ఆయన మన మనవి ఆలకించును" అని గుర్తుంచుకోవడం మంచిది (1 యోహా. 5:14). దేవుడు మన ప్రార్థనలు వినాలంటే మనం ఆయన చిత్తమేమిటో తెలుసుకొని ప్రార్థించాలని స్పష్టంగా అర్థమౌతోంది. మనం ఆయన చిత్తం తెలుసుకోవాలంటే ప్రతిరోజు బైబిలును అధ్యయనం చేయాలి. తన దేశ ప్రజలు పడుతున్న బాధలు చూసినప్పుడు, ఆ కరువు పోవాలని ఏలీయా కూడా తప్పక కోరుకొనివుంటాడు. ఆ రోజు దేవుడు చేసిన అద్భుతాన్ని చూశాక, ఏలీయా హృదయం ఆయన పట్ల కృతజ్ఞతతో నిండిపోయివుంటుంది. అలాగే, మన ప్రార్థనల్లో కూడా దేవుని పట్ల హృదయపూర్వకమైన కృతజ్ఞతతో, బాధలు, కష్టాలు పడుతున్న మన దేశ ప్రజల కొరకు ప్రార్థించాలి. అలాగే సత్యవంతుడైన దేవుని తెలుసుకొనునట్లు ప్రార్థించాలి.

నేడు మనం చేసే ప్రార్థనలు ఎలాగున్నవో పరిశీలించుకుందాం. ఏదో ప్రార్థించాలి కాబట్టి ప్రార్థిస్తున్నామా? ప్రార్థించడానికి సమయము వచ్చింది కాబట్టా? ఎవరినో మెప్పించడానికి "బాగా ప్రార్థించడానికి" ప్రయత్నిస్తున్నామా? ప్రార్థనలో మంచి పదాలు వల్లించడం, మతపరంగా మాట్లాడడం బాగుంటుంది కాని అవి కేవలం నామకార్థ, అర్థరహిత ప్రార్థనలు. ఏమి ప్రార్థిస్తున్నామో ఎరిగి ప్రార్థించాలి. దేవుడు సహాయం చెయ్యకపోతే పరిస్థితి ఎంత చెడ్డగా ఉంటుందో ఆలోచించండి. దేవుని ప్రత్యుత్తరం ఎంత అవసరమో ఆలోచించండి. కాబట్టి, ఆయన చిత్తమేమిటో తెలుసుకొని ప్రార్థించే వారంగా ఉందాం.

– **కె. జాన్ భూషణం**, మేనేజింగ్ ఎడిటర్

# విద్యార్థి వెలుగు

UESI తెలంగాణ

Volume IV - Issue X, October 2021
A publication of the UESI-TS Publication Trust

## విషయ సూచిక

| | |
|---|---|
| Improving prayer life | 4 |
| A model prayer in times of terror | 6 |
| మాదిరికరంగా జీవించిన విద్యార్థులు | 8 |
| సత్యాన్ని వెల్లడిచేయి | 10 |
| The first man who led Jew from Babylon to Jerusalem | 14 |
| నా ప్రాణమా నీవు ఏల క్రుంగియున్నావు? | 20 |
| ప్రార్థనలో బలవంతుడు | 22 |
| ప్రార్థన నేర్పుమయ్యా! | 25 |
| చేవెళ్ల | 28 |
| వికసించిన పుష్పం | 29 |

## EDITORIAL BOARD

Editor and Publisher:

Mr. Dasari Rajesh, Hyderabad

Managing Editor:

Mr. K. John Bhushanam, Hyderabad

Litt. Dept. Sec.: Mr. T. Nani Babu, Hyderabad

**Members:**

Mrs. P. Ruth Vinay, Rangareddy

Mr. S. Simon, Hyderabad

Mrs. P. Raja Kumari, Hyderabad

## UESI-TS Account Details

Name - UESI-TS
Bank - State Bank of India
A/C No - **35233350086**
Branch - Bowrampet
IFSC code - SBIN0020437
Kindly inform the office after depositing amount
Ph. 7386598974

## VV & LITERATURE Account Details

Name - UESI PUBLICATION TRUST
Bank - Canara Bank
A/C No - **0624101037187**
Branch - East Maredpally, Secunderabad
IFSC code - CNRB0000624
Kindly inform the office after depositing amount
Ph. 9491595765

**Note:** This account is only for VV & Literature purchases

Themes for

**Nov'21** : Hope
**Dec'21** : I am Blessed (Due to birth of Christ)

**Note: Please send your write-ups on or before 15th of every month to editorvv2018@gmail.com**

# పాఠకుల స్పందన....

ప్రియమైన విద్యార్థి వెలుగు పాఠకులకు మనవి. ప్రతినెల వివిలో వచ్చే ఆర్టికల్స్ మీద మీ సూచనలను, నేర్చుకున్న విషయాలు **పాఠకుల స్పందన....** కు editorvv2018@gmail.com లేక 9491595765 (వాట్సాప్) ద్వారా పంపించగలరు

## Nalgonda Evangelistic Camp Report

Dear brothers and sisters in Christ, thank you so much for your prayers. We praise God for the Girls Evangelistic Camp. We have seen work of Holy Spirit God in all the delegates. All the delegates (except 2) accepted the Lord Jesus Christ as their personal savior.

Freshers: 82 (80 accepted, 2 not accepted)

2nd Timers: 18 (already accepted and recommitted)

Graduates: 40 (Approx.)

Born again:80

Praise God for

1. He strengthened our lady graduates and used them in His ministry.
2. He enabled us to overcome every challenge.
3. He helped us to complete the camp with surplus

Pray God for

1. All the born again students may be nurtured and mentored by their local graduates.
2. All accepted students may grow as His disciples and to prepare for DT Camp.
3. Their excellence in their studies.

- Sis.G.Anitha, ST Region

## నూతన సబ్స్క్రిప్షన్ అమౌంట్ వివరాలు

హార్డ్ + సాఫ్ట్ కాపీ (సంవత్సరానికి)

విద్యార్థులకు - రూ. **150/-**


గ్రాడ్యుయేట్లకు - రూ. **300/-**

హార్డ్ + సాఫ్ట్ కాపీ (లైఫ్ - 10 సం॥రాలు)

విద్యార్థులకు, గ్రాడ్యుయేట్లకు - రూ. **2000/-**

సాఫ్ట్ కాపీ (లైఫ్ - 10 సం॥రాలు)

ఓవర్సీస్‌కు మాత్రమే - రూ. **2000/-**



# IMPROVING PRAYER LIFE

**- Baby Hiscox**

With lot of pain in my back and shoulder muscle, I sat in the lobby of a physiotherapist's clinic. All that I desired was a quick and easy way to get out of pain. I felt great that my pain subsided within few minutes of treatment. But my therapist sat with me to explain that the pain will completely stop bothering me only when muscles are strengthened and it will take time and needs discipline. My heart sank.

As a new believer, I had many answered prayers, which were almost answered instantly. But, my Lord taught me that, if I have to enjoy a successful Christian life, prayer has to be strengthened with disciplined exercises and it will take time. I am still in the process of improving my prayer life.

Prayer is intentionally conveying a message to God. Yet prayer is also an atmosphere. There is life in it. It's like breath. It should be an ongoing event. So prayer is both an action and an attitude. How do we improve my actions and attitudes without losing hope? The very desire to grow in prayer is a good

> **“Making a habit of praying at least for a specific minimum fixed time every day is good.**

sign that Holy Spirit God is working in us. Let us take heart. This is the very first step of improving our prayer life. Let us start with baby steps.

To improve prayer life, making changes in our attitude comes first. We should develop a sense of God’s presence in and all through. We should develop our relationship with the Lord so that we can share both our joys and sorrows with him anytime. This is again a shift in attitude. His priorities should become our priorities. Our Quiet times shape our prayers. They teach us to respond to God’s perspectives. We should long for a transformed life. Believing that prayer is an aroma to our Lord will build a passion towards prayer. When we trust that God will answer, we will pray meaningfully.

Few changes that we can make in our life style: Based on our responsibilities and available time, we should be practical in planning our prayer-times. For example, as a working mother, I may not be able to plan 7 hours of prayer-time every day. However, we should never let this stand as an excuse for not praying enough. Making a habit of praying at least for a certain minimum fixed time every day is good. It demands discipline, hard work and most of all, a deep desire. As we continue, we should grow in both quantity and quality. The distractions which keep us away from prayer and distractions during prayer should be shut. Praying aloud and praying with definite points will help us grow. We need to look for opportunities. For example: as soon as kids sleep, as soon as work gets over etc…

Forgetting our failures, we should strive forward in prayer life. Prayer and ministry can never be separated. We as people called for student ministry, have prayer as the best weapon to reach our mission and live up to our vision. •

## PERSONS WHO PRACTICED GOOD PRAYER LIFE

**Paul Yonggi Cho:** He led the largest church congregation in the world yet he prayed four to five hours a day. He said that prayer is the secret to his success.

**Bakth Singh:** No matter what the task, the place, time or people, he prayed specifically and started the work only after getting the answer in prayer. He modeled the experience of kneeling and praying all his life.

**Joseph Abhishek Rao:** He prayed with great burden for unreached districts. Whenever he passed through such districts during his train journeys he would get down from the train, kneel down in the station and pray that God will raise students in that place to bear witness to the gospel.

**Baby Hiscox,** Graduate, HCU Zone, Hyderabad



# A MODEL PRAYER

Our world seems so out of control right now. The news is evidence that too many people are in trouble and fear.

Recently we saw how dangerous Covid-19 effect was on the whole world. In the second wave, so many Christian believers lost their loved family members, church elders and pastors.

What is the confidence of a believer in these pandemic situations? What should we pray in these terrible situations?

Let us try to take some lessons from the life of Jacob.

After staying for 20 years in the home of his father-in-law Laban, Jacob was heading home to the land God promised his grandfather Abraham. Jacob was obeying God's command to return home, so he was in the will of God. But he was scared of his brother Esau, so he prayed.

If we read from Genesis 32:9-12, we can see how Jacob prayed. He was praying in great distress and fear (vv 7 & 11). He was afraid that his brother would attack him and his family in response to his treachery.

His prayer is a model prayer for our personal lives and our congregations.

*1. Jacob remembered the God of his fore fathers* (v9)

It echoes how the Lord revealed Himself to Jacob at Bethel as the God of Abraham and God of Isaac. In our prayer also, first we should



# in times of TERROR

- Anil Elisala

acknowledge that He is the Creator of heaven and earth, our Saviour, the infinite, all powerful, all knowing, and that everything is under his control and nothing will happen without His knowledge. So, even in terrible situations we can worship the Lord and relate to Him the way He revealed Himself to us personally.

*2. Jacob claimed the promise of God* (v9 & 12)

Here Jacob reminded God that He had promised to deal kindly with him (31:3). Our God is the God who promises and fulfils them without fail. Joshua 21:45 says that *"Not one of all the Lord's good promises to Israel failed; everyone was fulfilled".* So, even in the terrible times we can approach Him with confidence and claim His promises.

*3. Jacob confessed his sins to God* (v10)

Our sins are the hindrances to get deliverance from the Lord (Is 59:1-2). God is always interested to hear our issues and rescue us from our troubles. But our sins will not permit us to have fellowship with God and become a hindrance. Let us identify sin in our life and come to His throne of grace boldly and obtain mercy and find grace in time of need (Heb 4:16).

*4. Jacob asked God for deliverance* (v11)

Jacob approached God with great faith. He expressed his genuine feelings to God and sought His deliverance.

We also have to shout to the Lord for his deliverance from fear, panic, insecurity, financial problems, health problems and every problem.

So, dear all even in this terrible situation, we have to acknowledge that our Father who is in heaven is worthy of our worship. He receives us through Jesus and delivers us from all the terror. •

**Anil Elisala,** UESI-MP staff, Jabalpur

# మాదిరికరంగా జీవించిన విద్యార్థులే



– కె. బర్నబాస్

క్రీ.పూ 605వ సం॥లో యూదా దేశాన్ని యెహోయాకీము అనే రాజు పాలిస్తున్న రోజులలో బబులోను సామ్రాజ్యాధిపతి నెబుకద్నెజర్ యెరూషలేము మీదికి దండయాత్ర చేశాడు. రాజును బంధించి దేవాలయములోని విలువైన ఉపకరణములను, దేశంలోని విలువైన సంపదను కొల్లగొట్టుకుపోయాడు. అంతేకాక దేశంలోని 10వేల మంది యువకులను, పరాక్రమవంతులైన వారిని కూడ బానిసలుగా తీసుకు వెళ్ళాడు.

**1.పరిస్థితులు మారినా, ప్రార్థించిన విద్యార్థులు**

నెబుకద్నెజరు అనే రాజు ఇశ్రాయేలు దేశంలోని 10వేల మందిని తమ దేశంలో రకరకాల పనులు చేయించుకొనుటకు తీసుకొనిపోయాడు. ఆ 10వేల మంది యువకులు చాలా బాధలలో బిక్కుబిక్కుమంటూ కాలం గడిపారు. కాని కొంతమంది యువకులు తమ తల్లిదండ్రులు పూజించిన దేవునిపై నమ్మకం ఉంచి మనసులో తమ చదువు, భవిష్యత్ జీవితం గురించి ప్రార్థించి ఉంటారని దానియేలు 1వ అధ్యాయం ద్వారా తెలుస్తుంది. సామెతలు 2:2-6 ప్రకారం సర్వశక్తి గల దేవునికి ప్రార్థించిన వారికి తెలివి, వివేచన, జ్ఞానం ఆయన అనుగ్రహిస్తాడని పరిశుద్ధ గ్రంథం తెలియజేస్తుంది. నలుగురు విద్యార్థులకు నాయకుడిగా ఉన్న దానియేలు ప్రార్థించి మంచి నిర్ణయం తీసుకున్నాడు. ప్రార్థన పరిస్థితులను మారుస్తుంది

**2. పరీక్షలలో విజయం సాధించిన విద్యార్థులు**

బానిసలుగా కొనిపోబడిన 10వేల మందికి పరీక్ష నిర్వహించారు. ఆపరీక్షలో ఇశ్రాయేలు రాజ వంశంలో సౌందర్యవంతులైన నలుగురు విద్యార్థులు ఎన్నికైనారు. ఆ విద్యార్థులు దానియేలు, హనన్యా, మిషాయేలు, అజర్యా. వీరిని రాజు బబులోను విశ్వవిద్యాలయంలో చేర్చుకున్నాడు. ఆ బాలురకు రాజు భుజించే ఆహారం వడ్డించి 3 సం॥రాలు కల్దీయుల విద్యను, భాషను, సంస్కృతిని, సకల శాస్త్రములను నేర్పించండి అని అష్పెనజు అనే తన నపుంసకుల అధిపతికి ఆజ్ఞాపించాడు. ఆ విద్యార్థుల ప్రార్థనను ఆలకించిన సర్వోన్నతుడగు దేవుడు కఠినుడైన రాజుకు మంచి బుద్ధి కలిగించి, బానిసలుగ తీసుకురాబడిన వారికి మంచి భోజనం వడ్డించి విశ్వవిద్యాలయంలో చదువుకొనుటకు అవకాశం కలిగింది. విద్యను అభ్యసిస్తున్న రోజులలో వారి వస్త్ర ధారణను మార్చారు. భాషకాని భాషలో విద్యాబోధన చేసారు. సంస్కృతి, ఆచారాల విషయంలో ఈ విద్యార్థులు అభ్యంతరం చేయలేదు. కాని

భుజించు భోజనం విషయంలో వచ్చిన సమస్య గురించి దానియేలు తన దేవునికి ప్రార్థన చేసియుండ వచ్చును.

### 3. పరిశుద్ధతకు ప్రాముఖ్యతనిచ్చిన విద్యార్థులు

ఈ నలుగురు విద్యార్థులలో నాయకుడిగా ఉన్న దానియేలు, తన దేవుని కొరకు పవిత్రంగా జీవించాలని విశ్వాసంతో నిర్ణయం చేసుకున్నాడు (1:8). ఆయన కోరిక మేరకు సర్వశక్తిగల దేవుడు నపుంసకుల అధిపతికి మంచి బుద్ధిని కలిగించాడు (1:9). దానియేలు తీసుకున్న నిర్ణయానికి ముగ్గురు స్నేహితులు దేవుని కొరకు పరిశుద్ధంగా జీవించాలని నిర్ణయించుకున్నారు. పరిశుద్ధులగుటకే దేవుడు మనలను పిలిచెను గాని అపవిత్రులుగా ఉండుటకు పిలువలేదు (1 థెస్స 4:7). అవును, దానియేలు అతని స్నేహితులు దేవుని కోసం పరిశుద్ధంగా జీవించుటకు తీర్మానించుకున్నారు. దేవుడు వారి తీర్మానమును బలపరిచాడు. తోటి విద్యార్థులందరు రాజు భుజించు ఆహారమును ఆరగించి విద్యనభ్యసించారు. కాని దానియేలు అతని స్నేహితులు మాత్రం శాకాహార భోజనం మాత్రమే ఆరగించి విద్యనభ్యసించారు, దేవుని మహిమ పరిచారు. కళాశాల విద్యార్థులుగా మనం ఉన్న ప్రాంతంలో పవిత్రంగా జీవిస్తున్నామా?

### 4. పరిశోధింపబడిన విద్యార్థులు

పది రోజుల తరువాత రాజు భుజించే ఆహారమును తిని చదివిన విద్యార్థులను, శాకాహార భోజనం ఆరగించి విద్యనభ్యసించిన నలుగురు విద్యార్థులను పరీక్షించగా, మిగతా విద్యార్థులందరి కంటె, ఈ నలుగురు విద్యార్థుల ముఖాలు సౌందర్యవంతంగాను, కళగాను కనబడినాయి. అప్పుడు నపుంసకుల అధిపతి రాజుగారికి తెలియకుండా 3 సం॥రాలు శాకాహార భోజనం వడ్డించుటకు చాలా కష్టతరమైన బాధ్యతను తీసుకున్నాడు. చదువు విషయంలో మానసికంగా, శారీరకంగా మన స్నేహితుల మధ్య దేనిని ప్రభావితం చేస్తున్నాం?

### 5. పరీక్షించబడి, పరిశీలించబడి ఫలితమును అనుభవించిన విద్యార్థులు

బబులోను విశ్వవిద్యాలయంలో 3 సం॥రాల విద్యాభ్యాసమును పూర్తి చేసుకున్న విద్యార్థులందరికి నెబుకద్నెజర్ రాజు ఇంటర్వ్యూ నిర్వహించాడు. ఆ ఇంటర్వ్యూలో దానియేలు అతని స్నేహితులు హనన్యా, మిషాయేలు, అజర్యా అనేవారు మాత్రమే ఎన్నిక చేయబడ్డారు. ఈ నలుగురు విద్యార్థులు బబులోను దేశంలోని శకునగాండ్ర కంటెను, గారడీ విద్య గలవారి కంటెను పదియంతలు శ్రేష్టులని తెలియబడింది. దీనికి ప్రాముఖ్యమైన కారణం దేవుడు వారి ప్రార్థన ఆలకించి కల్దీయుల విద్యలోని అన్ని పాఠ్యాంశములలో జ్ఞానం, వివేచన అనుగ్రహించాడు (1:17).

దానియేలు అతని స్నేహితులు దేవునిపై ఆధారపడినారు, ప్రార్థించారు, విశ్వాసముంచినారు. అందువలన సకల శాస్త్రములలో తెలివియు, వివేచనయు దేవుడు వారికి దయచేసెను. ఆ రోజులలో బానిసలుగా కొనిపోబడిన ఈ నలుగురు విద్యార్థులు బబులోను దేశంలో కఠినుడైన రాజుచే సన్మానింపబడినారు. బబులోను దేశంలో ఉన్నతమైన పదవులలో స్థిరపడినారు. దేవుని మహిమపరిచారు. మనం చదువుతున్న కళాశాలలో మన చదువు, సాక్ష్య జీవితం దేవునికి మహిమకరంగా ఉండునట్లు జీవించుదాం!

### ముగింపు

ప్రియమైన కళాశాల, విశ్వవిద్యాలయాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులారా, కొలస్సి 2:3 ప్రకారం బుద్ధి, జ్ఞానములు, సర్వసంపదలు దేవునియందే గుప్తములైయున్నవి. విశ్వాసముతో జ్ఞానము దయచేయుము ప్రభువా అని అడగవలెను (యాకోబు 1:5). దేవుడు తప్పకుండా జ్ఞానం దయచేస్తాడు. ఒకసారి దానియేలు, అతని స్నేహితుల జీవితాలను పరిశీలిద్దాం. వారికి తల్లిదండ్రులు, బంధువులు దూరమయ్యారు. వారికి సలహాలిచ్చేవారు, సహాయం చేసేవారు ఎవ్వరులేరు. ఒకసారి వారి భవిష్యత్తు గురించి ఆలోచిస్తే అగమ్య గోచరం. మనకు అన్ని అసాధ్యంగా కనపడుతాయి. కాని దేవునికి సమస్తం సాధ్యం. ఆ విద్యార్థులు దేవునిపై ఆధారపడినారు, కష్టపడి చదివినారు, చక్కని క్రమశిక్షణ అలవరచుకొన్నారు. దేవుడు అవకాశమిచ్చిన ప్రతి దానిలో విజయం సాధించారు. బబులోను దేశంలో రాజుచే సన్మానించబడినారు. మంచి ఉద్యోగంలో స్థిరపడి దేవుని మహిమపరిచారు.

ప్రియాతి ప్రియమైన విద్యార్థులారా, ప్రస్తుత రోజులలో మన తల్లిదండ్రులు, సకలసౌకర్యాలు కలిగించుటకు చక్కటి ప్రణాళికలు వేసుకొని మంచి కళాశాలలో చేర్చుతున్నారు. ఆ కళాశాలలో మన చదువు, సాక్ష్య జీవితం ఎలా ఉందో ఒకసారి పరిశీలించుకుందాం. చదువు, క్రమశిక్షణ, సాక్ష్యజీవితం విషయంలో దానియేలు, హనన్యా, మిషాయేలు, అజర్యా అనే విద్యార్థులను మాదిరిగా చేసుకుందాం. వారివలె మనం ఉన్న కళాశాల ప్రాంగణాలలో పరిశుద్ధంగా జీవిస్తూ దేవుని మహిమపరుచుటకు ప్రయత్నించుదాం. •

"ప్రార్థన పాపం చేయకుండా ఆపుతుంది, ఆలాగే పాపం ప్రార్థన చేయకుండా ఆపుతుంది" – జాన్ బన్యన్

**కె.బర్నబాస్,** టీచర్ మరియు గ్రాడ్యుయేట్, మంచిర్యాల



# సత్యాన్ని వెల్లడిచేయి

- చిదానంద

భావితరానికి బాటగా లేవాలి నీ సాక్ష్యం
నవతరానికే నాందిగా రావాలి నా సాక్ష్యం
దేవుని గొప్ప కార్యములన్ని
యువతరమంత గ్రహించాలి
దేవుని హస్త బల ప్రభావముల్
సమాజమును కదిలించాలి

ఈ పాటను ప్రోగ్రామ్‌లు, క్యాంప్‌లు మొదలైన వాటిలో చాలాసార్లు విని ఉండవచ్చు. ప్రాథమికంగా, ఈ పాట లోకంలో సాక్ష్యాని లేవనెత్తడంపై మన దృష్టిని మలుస్తుంది. సాక్ష్యాన్ని లేవనెత్తడం, సజీవ సాక్ష్యం అనేవి క్రైస్తవ జీవితంలో రెండు ముఖ్యమైన అంశాలు. ఈ కోవిడ్ పరిస్థితుల కారణంగా, జూమ్/అందుబాటులో ఉన్న మార్గాల ద్వారా ఆన్‌లైన్‌లో పరిచర్యను కొనసాగిస్తున్నాం. ఈ సమయంలో విద్యార్థులకు సువార్త ప్రకటించడం కష్టం కానీ అసాధ్యం కాదు.

మనకు తెలిసినట్లుగా యుఇయస్‌ఐకి 4 లక్ష్యాలు ఉన్నాయి

1. సౌవార్తీకరణ　　2. సహవాసం
3. సాక్ష్యం　　4. ప్రేషిత సేవ

ఈ నాలుగు లక్ష్యాలలో ఒకటైన సౌవార్తీకరణ, బోధన/ప్రకటనకు సంబంధించినది, మరో రెండు లక్ష్యాలైన సహవాసం, ప్రేషిత సేవ పాల్గొనడం/ప్రోత్సహించడానికి సంబంధించినవి, కానీ మూడవ లక్ష్యమైన సాక్ష్యం ప్రజలను ప్రభావితం చేయడానికి సంబంధించినది.

### స్టేట్‌మెంట్

క్రైస్తవ చారిత్రక విశ్వాస సత్యాలకు కళాశాలల్లో సాక్ష్యాన్ని లేపుతూ, అందలి సందేశం మానవ జీవితానికి, అతడు ఎదుర్కొనే సమస్యలకు పరిష్కారం అని గ్రహించేలా చూపడం.

### మూడవ లక్ష్యాన్ని మనం ఎలా అర్థం చేసుకోగలం?

ఏమి చేయాలి? సాక్ష్యాన్ని లేవనెత్తాలి
ఎక్కడ చేయాలి? కళాశాల ఆవరణలో
ఎవరి ద్వారా? ఇయు విద్యార్థుల సమూహం ద్వారా
దేనికి? చారిత్రక క్రైస్తవ విశ్వాస సత్యాలకు
ప్రయోజనం? మానవ జాతి సమస్యలకు పరిష్కారాన్ని చూపడానికి

### సాక్ష్యాన్ని లేవనెత్తాల్సిన ఆవశ్యకత

1. ఇది దేవుని ఆజ్ఞ. (మీరు భూదిగంతముల వరకును, నాకు సాక్షులైయుందురని వారితో చెప్పెను, అ.పొ 1:8).
2. దేవుని మహిమపరుస్తుంది, ఇతరుల ముందు ప్రకాశిస్తుంది (మత్తయి 5:16).
3. సత్యంతో కూడిన సాక్ష్యం జీవితాలను కాపాడుతుంది (అ.పొ 4:20).
4. ఎందుకంటే మనం క్రీస్తు కోసం ప్రత్యేకపరచుకుంటాం మరియు సాక్షులుగా ఉండటానికి పిలువబడ్డాం (1 పేతురు 2:9-10)

### కళాశాలలు/క్యాంపస్‌లలో దేవునికి సాక్షిగా ఎలా ఉండగలం?

సాక్ష్యాన్ని లేవనెత్తడమంటే క్రీస్తు గురించి చెప్పడం మాత్రమే కాదు, మన జీవితంలో క్రీస్తును చూపించడం కూడా. మనం దేవుని కోసం భిన్నమైన జీవనశైలిని కలిగి జీవించాలి. ఒక

విద్యార్థిగా క్యాంపస్‌లో ప్రత్యేకమైన జీవితాన్ని గడపాలి. మన జీవితం మన పెదవుల కంటే ఎక్కువగా మాట్లాడాలి. కళాశాల ప్రాంగణాలను ప్రభావితం చేయాలంటే, క్రైస్తవ చారిత్రక విశ్వాస సత్యాలకు సాక్ష్యాన్ని లేపుతూ, అందలి సందేశం మానవాళి సమస్యలకు పరిష్కారమని తెలియజేయాలి.

**విద్యార్థులను ప్రభావితం చేయడానికి, సాక్ష్యాన్ని లేవనెత్తగల కొన్ని అంశాలు**

- వారితో ఎక్కువ సమయం గడపాలి. కానీ మన సంభాషణ లోకసంబంధమైన విషయాలకు దారితీయకూడదు.
- బిజీ షెడ్యూల్స్‌లో ఉన్నప్పటికీ విద్యార్థుల పట్ల శ్రద్ధ వహించాలి
- వారు ఒంటరిగా ఉన్నప్పుడు వారిని కలవాలి.
- పారదర్శకమైన జీవితాన్ని గడపాలి.
- కష్టపడి చదువులో అత్యుత్తమంగా నిలవాలి
- సంతృప్తికరమైన జీవితాన్ని గడపాలి.
- తప్పులు చేసినప్పుడు తిరస్కరించడం కంటే ఎక్కువగా వారిని వారిగా అంగీకరించాలి.
- అసౌకర్యంగా ఉన్నప్పటికీ ప్రేమతో, చిరునవ్వుతో సమాధానమివ్వాలి
- వారిని అర్థంచేసుకోవాలి, సహాయం చేయాలి.
- సినిమాలు, చిట్‌చాట్ మొదలైన వాటికి రమ్మని అడిగినప్పుడు నో అని చెప్పాలి.
- సమయపాలన పాటించాలి.
- చిత్తశుద్ధి కలిగి ఉండాలి.
- హాస్టల్స్‌ను సందర్శించాలి.
- ఇతరులు మనతో గడిపేటట్లు మన ప్రవర్తన ఆకర్షించాలి.
- నిరాడంబరమైన జీవన విధానాన్ని గడపాలి.
- అకడమిక్ సంబంధమైన పుస్తకాలే కాకుండా ఇతర పుస్తకాలు కూడా చదవాలి.

**మనం ఇతరులను ప్రభావితం చేయగల కొన్ని అంశాలు మాత్రమే కానీ ప్రాథమికంగా మనలో ఇవి ఉండాలి**

**1. వారి కోసం ప్రార్థన చేయాలి**

ఎందుకంటే ప్రార్థనకు ప్రత్యామ్నాయం లేదు. ప్రార్థన మాత్రమే వ్యక్తులను మారుస్తుంది. ప్రార్థించే క్రైస్తవుడే శక్తివంతమైన క్రైస్తవుడని మనకు తెలుసు కాబట్టి కన్నీళ్లతో ప్రార్థించడం, అవసరాన్ని బట్టి ఉపవాస ప్రార్థనలు చేయడం, వ్యక్తిగత ప్రార్థన జీవితం కలిగి ఉండాలి.

**2. దేవునితో ఎక్కువ సమయం గడపాలి**

దేవుని వాక్యాన్ని ధ్యానించడం మాత్రమే మన ఆధ్యాత్మిక జీవితానికి ఇంధనం. అర్థవంతమైన క్వయిట్ టైం క్రమం తప్పకుండా కలిగి ఉండాలి. క్రమం తప్పకుండా బైబిల్ చదవడం, నెలకోసారి లేదా రెండుసార్లు వ్యక్తిగత బైబిల్ అధ్యయనం (పిబియస్) చేయాలి.

**3. విద్యార్థుల కోసం దర్శనం కలిగి ఉండాలి**

ఎందుకంటే దర్శనం లేని చోట విద్యార్థులు నశించిపోతారు. "మిషన్ లేని విజన్ కేవలం ఒక కల, విజన్ లేని మిషన్ కేవలం సమయాన్ని గడుపుతుంది, విజన్ విత్ మిషన్ ప్రపంచాన్ని మార్చగలదు" – జోయల్ ఎ బార్కర్.

**4. కరుణతో కూడిన ప్రేమను చూపించాలి**

క్రీస్తు పట్ల ప్రేమ మాత్రమే మనల్ని నిస్వార్థంగా బేషరతుగా ప్రేమించేలా చేస్తుంది.

**సాక్ష్యాన్ని లేవనెత్తడంలో విఫలమవడానికి అడ్డంకులు లేదా కారణాలు**

- నశించే విద్యార్థుల పట్ల దర్శనం, భారం లేకపోవడం.
- శోధనలకు లొంగిపోవడం, లోకానుసారమైన కోరికలతో సంతృప్తి చెందడం.
- వ్యక్తిగత ప్రార్థనా జీవితం లేకపోవడం.
- క్రమంగా చదవడాన్ని వాయిదా వేయడం, పరీక్షలు ప్రారంభమైనప్పుడు నైట్ అవుట్‌లు చేయడం.
- దేవుని పట్ల ఆసక్తి లేకపోవడం.
- సోషల్ మీడియాలో ఎక్కువ సమయం గడపడం.
- సోమరితనం, భయం, అవమానింపబడినట్లుగా భావించడం, వాక్య పరిజ్ఞానం లేకపోవడం.
- చదువుకు, పరిచర్యకు తగిన సమయాన్ని కేటాయించుకోకపోవడం.
- ఇతర విద్యార్థులతో పోల్చుకోవడం, స్వార్థపూరితంగా ఉండడం
- లోకానుసారమైన విద్యార్థుల ప్రభావానికి లోనుకావడం
- చదువులో వెనుకబాటు, బ్యాక్‌లాగులు, చదివేది అన్వయించుకుంటూ (అప్లికేషన్ ఓరియెంటెడ్) చదవకపోవడం.
- దేవుని గురించి మరింత తెలుసుకోవడానికి వాక్యాని కంటే ప్రాపంచిక జ్ఞానానికి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడం.
- విశ్వాసానికి సంబంధించిన మూలాలపై స్పష్టమైన అవగాహన లేకపోవడం.

**ముగింపు**

యేసు ప్రభువు కొండ మీద ప్రసంగంలో "మీరు లోకానికి ఉప్పు, మీరు లోకానికి వెలుగు" అని అన్నాడు. ఉప్పు తన సారాన్ని కోల్పోకూడదు, వెలుగు మరుగైయుండకూడదు (మత్తయి 5:13–14). అలాగే మన కళాశాలలో క్రైస్తవ చారిత్రక సత్యాలకు (క్రీస్తుకు) సాక్షులుగా ఉండాలి. ఫిలిప్పీ 2:16లో "అన్యజనుల మధ్య జీవవాక్యం చేత పట్టుకొని జ్యోతులవలె కనబడాలి" అని పౌలు అంటాడు.

సాక్షిగా జీవించాలంటే అనేక సార్లు నిందలు, అవమానాలు వస్తాయి. అయినా సరే, పౌలు చెప్పినట్టు "ఆకాశమునందు కనబడిన దర్శనమునకు అవిధేయుడిని కాక" మనం కూడా మన పితరుల వలే దర్శనం కలిగి జీవించాలి.

జీవం గల దేవుని గ్రంథంలోని పేజీలు తెలంగాణ విద్యార్థుల పేర్లతో నింపబడునట్లు ప్రార్థించుదామా?

**"నిజమైన సాక్ష్యం లేవనెత్తడం మాటల ద్వారా కాదు కాని క్రియల ద్వారా చేయాలి"** – మెక్ డోనాల్డ్ ●


**Bibliography:**

1. Witness for me
2. Hand Book on Aims of UESI.



**చిదానందా,** చిత్తూరులో డిజైన్ ఇంజనీర్‌గా పనిచేస్తున్నారు.

# Office Bearers for 2021-23




| Name | Role/Region | Place | Contact |
|---|---|---|---|
| **EC Members** | | | |
| Mr. N. Sunil Kumar | President | Hyderabad | 9440752310 |
| Mr. E.J. Moses | Secretary | Mahabubnagar | 9440780800 |
| Mr. Suresh Arja | Treasurer | Hyderabad | 9866105878 |
| Mr. K. Adam Kumar | TS WC Secretary | Kodad | 9490536446 |
| Mr. Dasari Rajesh | State Secretary | Hyderabad | 9440382572 |
| **EC Graduate Members** | | | |
| Mr. Prakash Rapaka | Regions I\C | Hyderabad | 8008402016 |
| Mr. P. S. Sunder Raj | Departments I/C | Jadcherla | 9949848540 |
| Mrs. Hephzibah John | Lady Graduate | Nizamabad | 9989152042 |
| Mr. Gabriel | Staff Represntative | Hyderabad | 9985181803 |
| **EC Student Members** | | | |
| Ms. Sujatha | South Telangana | Nalgonda | 6309748126 |
| Ms. Sharon | Central Telangana | Mehdipatnam | 7330659128 |
| Mr. Chanti | East Telangana | Khammam | 7569014930 |
| Mr. Raju | West Telangana | Patancheruvu | 9177256954 |
| Mr. Prashanth | North Telangana | Jagithyal | 7901083530 |
| Ms.Sandhya | OU | Hyderabad | 6281738480 |
| **SDC Members** | | | |
| Mr. Y. Divakar Reddy | Member | Hyderabad | 9989707782 |
| Mr. P. Vinay Kumar | Member | Hyderabad | 8186894107 |
| Mrs. Lilly Stanley Jones | Member | Mancherial | 9849567928 |
| **TS – EGF Working Committee Members** | | | |
| Mr. K. Adam Kumar | Secretary | Kodad | 9490536446 |
| Mr. David Bollampalli | Central Telangana | Hyderabad | 9908299157 |
| Mr. D Jaya Babu | Central Telangana | Hyderabad | 9177893222 |
| Mr. D. Kishore | Central Telangana | Rangareddy | 9866540322 |
| Mr. T. Jeevaratnam | North Telangana | Nirmal | 9492131720 |
| Mr. Talla. David | East Telangana | Warangal | 9866609874 |
| Mr. Ajay Kumar | West Telangana | Nizamabad | 9177102040 |
| Mr. David Teegala | South Telangana | Nakrekal | 9963356136 |
| Mrs. Alpha Anandaraj | Lady Grad. Member | Warangal | 9849521602 |
| Mr. Sandeep | Staff Representive | Waranagal | 90520 50030 |
| **TS EGF Department/Cells** | | | |
| Mr. S. Srinivasa Rao | Christian Home | Hyderabad | 9441267700 |
| Mr. Sugunakar R | Church Relation Cell | Hyderabad | 9491557628 |
| Mr. K.D.Jeremiah | Shepherd Cell | Mahabubnagar | 7661822152 |
| **EC Departmental Secretaries** | | | |
| Mr. Sunil Subhaskar | Planing & Evaluation | Sangareddy | 9491674196 |
| Mr. Satya Swaroop Roy. M | Faculty Development | Hyderabad | 9399995045 |
| Mr. K. Madhu Kiran | Property | Hyderabad | 9848576117 |
| Mr. Y. Sathyavelu | Career Guidance | Hyderabad | 9493514262 |
| Mr. Vijaykumar | Evang. & Testimony | Hyderabad | 9440970901 |
| Mr. Chittibabu | Missions | Kodad | 9293167936 |

| | | | |
|---|---|---|---|
| Mr. E.A.Paramjyothi | Audio Visual | Jadcherla | 9160712601 |
| Mr. Nani Babu | Literature | Hyderabad | 9182473706 |
| Mrs. Sucharitha | GMD | Nizamabad | 9963727184 |
| To be confirmed | UNIP cell | | |
| Mr. D. Sagar Babu | IT Cell | Hyderabad | 8008473547 |
| **Regional Coordinators** | | | |
| Mr. B. Devaraju | Central Telangana | Hyderabad | 9866244150 |
| Mr. K. Srinivas Rao | North Telangana | Ramagundam | 9989348182 |
| Mr. Venu | East Telangana | Hanamkonda | 8309960765 |
| Mr. R. Vinay Kumar | West Telangana | Kamareddy | 9440277595 |
| 46, Mr. Venkanna | South Telangana | Nalgonda | 9441164529 |
| **District Coordinators** | | | |
| Mr.Ch.V.Krishnamacharyulu | Hyderabad, CT | Hyderabad | 9490542278 |
| Mr.G.Joshi | Rangareddy, CT | BHEL | 9705336175 |
| Mr. D. Ramu | Karimnagar, NT | Kataram | 9849512699 |
| Mr. R. Ramesh (John Wesly) | Adilabad, NT | Kistampet | 8331876501 |
| Mr.K.Sudhakar | Khammam, ET | Kalluru | 9676690826 |
| Mr.T.Nagaraj | Warangal, ET | Warangal (U) | 9948527345 |
| Mr. B.Vijay Kumar | Nizamabad, WT | Kamareddy | 9494717088 |
| Mr.Immanuel | Medak, WT | Sangareddy | 9490781808 |
| Mr. Venkataswamy | Mahabubnagar, ST | Jadcherla | 9490323931 |
| Mr.G.Sundaram | Nalgonda, ST | Miryalaguda | 9908448657 |
| **Field Staff** | | | |
| Mr.Gabriel | Hyderabad, CT | Hyderabad | 9985181803 |
| Mr.K.Ravi Kumar | Hyderabad, CT | Hyderabad | 9705104989 |
| Mr.Apparao | Rangareddy, CT | Hyderabad | 9963168232 |
| Mr.B.Ramakrishna | Vikarabad, CT | Vikarabad | 7995380581 |
| Mr.Mohan | Karimnagar, NT | Karimnagar | 9866078071 |
| Mr.Ragupathi | Adilabad, NT | Adilabad | 8185952053 |
| Mr.Kiran Kumar | Mancherial, NT | Mancherial | 8886363292 |
| Mr.Srinivas | Sangareddy, WT | Sangareddy | 8500279978 |
| Mr.Ch.Nagaraj | Kamareddy, WT | Kamareddy | 8985886235 |
| Mr.Prabhakar | Kodad, ST | Kodad | 8639976032 |
| Mr. K. Raj Kumar | Mahabubnagar, ST | Mahabubnagar | 9573219180 |
| Mr.D.Sudhakar | Nalgonda, ST | Nalgonda | 9963007701 |
| Mr.Sundeep | Warangal, ET | Warangal | 9052050030 |
| Mr. Nageswara Rao | Khammam, ET | Khammam | 8886308410 |
| **Office Staff** | | | |
| Mr. M.Gidyonu | Office Assistant | Hyderabad | 9866652120 |
| Mr. Y.Prasanna Kumar | Accountant | Hyderabad | 7386598974 |
| Mr. K.John Bhushanam | Managing Editor | Hyderabad | 9491595765 |
| Sk. Rahmatullah | Office Assistant | Hyderabad | 9848504970 |
| **Publication Trust (PT)** | | | |
| Mr. A.S. Isaac | PT Chairman | Mahabubnagar | 9440456131 |
| **Auditing** | | | |
| Mr. M. Obulapathi | Internal Auditor | Hyderabad | 8008705149 |

Praise God for
Choosing unworthy vessels to serve Him

Pray God that
1. God may fill us with His Spirit and guide us.
2. All may focus on Protect and Preach, Focus Places, Focus Areas and RD wise ministry
3. All the office bearers may be a great model to the constituency

**- E.J.Moses, Executive Secretary**



# The first man who led the Jews

## FROM BABYLON TO JERUSALEM

**- Nithu Masih**

**History before his entry**

The first temple, built by Solomon, was destroyed by Nebuchadnezzar, the king of Babylon in the year 586 BC. Jeremiah 29:10) prophesied that the exile would last 70 years. In 539 BC, Cyrus invaded and conquered the Babylonian Empire. He defeated the Babylonians in battle and became the king of the Achaemenid Persian Empire.

**His entry in Babylon**

Zerubbabel was a descendant of David and was born to Shealtiel and grew up with his father's brother Pedaiah in Babylon during exile (Ezra 3:2). He was also known as the grandson of Jehoiachin (1 Chr 3:17), the last king of Judah before the Babylonian conquest Jehoiachin put aside his prison clothes and for the rest of his life ate regularly at the king's table. Zerubbabel was benefited both from his grandfather's favoured status and from his strong roots of Jewish faith, by growing up in Babylon's royal court and educated in the disciplines of politics and military. Sheshbazzar was the Persian or Chaldean name for Zerubbabel.

## God's Intervention

God prepared the heart of the gentile king Cyrus to allow the Jews to restore the temple of Jerusalem. King gave a decree that some of the Jews who were in captivity in Babylon were allowed to return to Jerusalem and rebuild their temple. (Ezra1) He was also appointed as the governor of Judah by King Cyrus (Haggai 1:1; 2:2, 21). These Jews returned under the leadership of Zerubbabel and Joshua.

## His call, commission and commitment

Zerubbabel had been commissioned by God to rebuild the temple (Ez 3-6, Zec 4:6-10). Zerubbabel not only knew the call of God, he obeyed, started and finished the task given by God.

## His major contributions

He was an influential political and religious leader in Israel during the time when Jewish exiles returned from captivity in Babylon. Zerubbabel led the first group of Jews, numbering 42,360, who returned from the Babylonian captivity in the first year of Cyrus the Great. He's best known for spearheading the rebuilding of God's Temple in Jerusalem in the 6th Century B.C. He led the process of rebuilding the Temple in Jerusalem. He built an altar and laid the foundations of the temple. The opposition of the "enemies" caused a delay of 17 years to rebuild the temple. Despite of various obstacles, Zerubbabel along with other exiles finished building the temple in the sixth year of the reign of Darius the King.

## Takeaways and our Challenge for today

Throughout Israel and Church history, people of God like Zerubbabel have been employed to carry the mission of God. All of them were called; they obeyed and fulfilled the plan and purpose of God in their lives. And now it is our turn to obey and fulfil the call of God to work among the college students. God is ready to use us as He used Zerubbabel. Let us commit our lives to protect and preach the students. •

**Nithu Masih,** Staff, Hyderabad

✦✦✦✦✦✦✦✦

## ప్రార్థన


**"ఆ పాత్రలు పరిశుద్ధుల ప్రార్థనలు" (ప్రక 5:8).**

సందర్భాన్ని చూచినట్లయితే 24 పెద్దలు ధూప ద్రవ్యములతో నిండిన సువర్ణ ప్రాతలు పట్టుకొని గొఱ్ఱెపిల్ల అనగా ప్రభువైన క్రీస్తు యేసు యెదుట సాగిలపడ్డారు. ఆ పాత్రలు పరిశుద్ధుల ప్రార్థనలు. ఇలాంటి పోలిక మనకు దావీదు రాసిన కీర్తన 141:2లో చూస్తాం.

**నా ప్రార్థన ధూపం వలెను**
**నేను చేతులెత్తుట సాయంకాల**
**నైవేద్యము వలెను నీ దృష్టికి**
**అంగీకారములగును గాక!**

కాని వాస్తవానికి దేవుడు బలిని కోరడు

**నీవు బలిని కోరువాడవు కావు**
**కోరిన యెడల నేను అర్పించుదును**



**దహనబలి నీకిష్టమైనది కాదు**
**విరిగిన మనస్సే దేవునికి ఇష్టమైన బలులు**
**దేవా, విరిగి నలిగిన హృదయమును నీవు అలక్ష్యము చేయవు**

మన ప్రార్థనలే మనం ఆయనకు ఇచ్చే ఆరాధనతో కూడిన అర్పణలు. అవి దేవుని సన్నిధిలో బంగారు ప్రాత్రలో యెంచబడిన ధూప ద్రవ్యార్పణలు. పరిశుద్ధుల ప్రార్థనలు దేవుని సన్నిధి చేరుతాయి. గనుక మన ప్రభువు గొప్ప సన్నిధిలోనికి ఈ లోకంలో ఉండగానే చేరే గొప్ప అవకాశం ప్రార్థన.

– రాజేష్ దాసరి,
స్టేట్ సెక్రటరీ, యుఇయస్ఐ–టియస్

"Prayer is where the action is." - John Wesley



# అక్టోబర్ 2021 ప్రార్థనాంశాలు

**సెంట్రల్ తెలంగాణ**

రీజినల్ కో-ఆర్డినేటర్: సహో. బి. దేవరాజ్
డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్స్: హైదరాబాద్ - సహో. సిహెచ్.వి. కృష్ణమాచార్యులు
రంగారెడ్డి - సహో. జి. జోషి
స్టాఫ్:
హైదరాబాద్- సహో.కె.గాబ్రియేల్ & సహోదరి నీతూ మస్సీ
హైదరాబాద్ -సహో.కె.రవికుమార్ & సహోదరి అరుణ కుమారి
రంగారెడ్డి-సహో.ఎ.అప్పారావ్ & సహోదరి సుజానా వెస్టన్
స్టాఫ్ కో-ఆర్డినేటర్: వికారాబాద్ - బి.రామకృష్ణ

**హయత్‌నగర్:** విద్యార్థులకు గాస్పల్ ఈవినింగ్, ఇయు సండే మంచిగా జరిగినందుకు, విద్యార్థినీ విద్యార్థులకు జరిగిన ఇ-క్యాంప్స్‌ను బట్టి స్తుతించండి.

గాబ్రియేల్, విజయ్, రంగారావ్‌ల ఆత్మీయ ఎదుగుదల, బ్రదర్స్ పాల్, కోటేశ్వరరావులకు పర్మినెంట్ ఉద్యోగం, ఆర్థికంగా స్థిరపడునట్లు, బ్రదర్ బాలాజి కుటుంబం, అతని భార్య సుఖప్రసవం, బ్రదర్ శ్రీను వివాహం, బ్రదర్ జానకిరాం కుటుంబ సభ్యుల రక్షణ కొరకు ప్రార్థించండి.

**హైటెక్ సిటీ:** ఇయు అఫిలియేషన్, ఇజియఫ్ క్రమంగా జరుగుతున్నందుకు, నూతనంగా వచ్చిన బ్రదర్స్ రమేష్, కాశి కుటుంబాలను బట్టి, బ్రదర్స్ శ్యాం, నాగయ్యలకు వచ్చిన ఉద్యోగాల్ని బట్టి స్తుతించండి.

సిస్టర్ షారోన్ కుమార్తెకు జ్వరం, వాంతులు తగ్గునట్లు, కుటుంబ రక్షణ కోసం, సిస్టర్ స్వప్న టైఫాయిడ్ నుండి స్వస్థత, తల్లిదండ్రుల భద్రత, జెమిమా, అభిషేక్‌ల కుటుంబం, ఆరోగ్యం, జెమిమా తల్లి ఆరోగ్యం (కండరాల నొప్పులు), క్రమంగా యంపిసిలు జరుగునట్లు, గ్రాడ్యుయేట్లందరూ క్రమం తప్పకుండా ఇజియఫ్‌కు హాజరవునట్లు, నూతన ఇబియస్ ప్రారంభించునట్లు, సింగిల్ గ్రాడ్యుయేట్స్ సిస్టర్ స్వప్న, బ్రదర్స్ శ్రీకాంత్, నాగయ్య, దేవయ్య, ధనకర్‌ల వివాహాలు బ్రదర్ రమేష్ కుటుంబం మరియు భూమి సమస్య కోసం, బెంజమిన్ సెమిస్టర్ పరీక్షల నిమిత్తం ప్రార్థించండి

**సనత్‌నగర్:** బ్రదర్ జాషువా కుటుంబానికి దేవుడు అనుగ్రహించిన బాబును బట్టి స్తుతించండి.

సిస్టర్ రజిత గవర్నమెంట్ ఉద్యోగం కొరకు, విద్యార్థినీ విద్యార్థులకు ఇబియస్ క్రమంగా జరుగునట్లు ప్రార్థించండి.

**రామాంతపూర్:** ఇంతవరకు దేవుని నడిపింపు, కాపుదలను బట్టి స్తుతించండి.

పరిచర్యలో ఇంతవరకు దేవుని సహాయాన్ని బట్టి, పిల్లలు మరియు గ్రాడ్యుయేట్స్ అందరి భద్రత, సెమిస్టర్ పరీక్ష ఫలితాలు, ఇండస్ట్రియల్ ట్రైనింగ్, సిస్టర్స్ త్రివేణి, జయా జాన్సన్, బ్రదర్ చైతన్యల ఆరోగ్యం కొరకు ప్రార్థించండి.

**కొంపల్లి:** పిహెచ్‌డి పొందిన బ్రదర్ నరసింహను బట్టి, విద్యార్థినీల యంపిసిలు ఆరంభమైనందుకు స్తుతించండి.

స్టీఫెన్ చదువు మరియు సిస్టర్ నీలిమ ఆరోగ్యం, విద్యార్థుల బైబిల్ స్టడీ ఆరంభం కొరకు ప్రార్థించండి.

**సైనిక్‌పురి:** నూతన కమిటీ ఏర్పాటు, ఇనాగురల్, ఇజియఫ్ క్రమంగా జరుగుతున్నందుకు, బ్రదర్ సతీష్ బంధువు అభి ప్రభువును అంగీకరించి బాప్తీస్మం తీసుకున్నందుకు, ఇంతవరకు కోవిడ్ నుండి అందరి కాపుదలను బట్టి స్తుతించండి.

జూమ్ ద్వారా జరుగుతున్న బిబియస్, యంపిసిలు, హవిలా గ్రేస్ మరియు జాన్‌శామ్యుల్ పరీక్షలు, బ్రదర్ కిరణ్ సోదరీలు నిష్మ, నేహల కాలేజ్ అడ్మిషన్, సింగిల్ గ్రాడ్యుయేట్స్ భవిష్యత్తు, వివాహాల కొరకు ప్రార్థించండి.

**బోయిన్‌పల్లి:** విద్యార్థినీ విద్యార్థులకు క్రమంగా జరుగుతున్న బిబియస్‌లు, అభిషేక్‌కు గీతాంజలి కాలేజిలో వచ్చిన బి.ఫార్మా సీట్‌ను బట్టి స్తుతించండి.

ఉద్యోగం కోసం చూస్తున్న సిస్టర్ శారా రమణయ్య కొరకు, సిస్టర్ వసంత సుఖప్రసవం, బ్రదర్ ఎల్లస్వామి ఇంటర్వ్యూలకు హాజరైయుండగా ఉద్యోగం కొరకు ప్రార్థించండి.

**సికింద్రాబాద్:** జరిగిన వేలడిక్టరీ ప్రోగ్రాం, ఫాలోఅప్

కొత్త బైబిల్ స్టడీస్ రెగ్యులర్‌గా జరుగుతున్నందుకు, 1,2,3 సం॥ విద్యార్థులు హాస్టల్స్‌లో సీటు పొందినందుకు స్తుతించండి.

జిఐఓఇ విద్యార్థుల ఆరోగ్యం, చదువు, 2,4,6 జిఐఓఇ సెమిస్టర్ పరీక్ష ఫలితాలు, నూతన కమిటీ ఏర్పాటు, యంపిసిలు క్రమంగా జరుగునట్లు, ఔట్‌గోయింగ్ విద్యార్థుల కొరకు ప్రార్థించండి.

**బిహెచ్ఇఎల్:** కోవిడ్ పరిస్థితుల్లో ఇంతవరకు దేవుని నడిపింపు, భద్రత, ఆన్‌లైన్‌లో జరుగుతున్న ఇజియఫ్, బైబిల్ స్టడీస్ క్రమంగా జరుగుతున్నందుకు స్తుతించండి.

కొత్త విద్యా సంవత్సరానికి గాస్పల్ కార్యక్రమాలు ప్రణాళిక చేయడానికి, పరిచర్యలో దేవుని జ్ఞానం, నడిపింపు, క్రొత్త విద్యార్థుల పరిచయాలు, ఆన్‌లైన్ బైబిల్ స్టడీస్, ప్రభావవంతమైన యంపిసిలు, ఈ మహమ్మారిలో అన్ని కుటుంబాలు మరియు విద్యార్థుల భద్రత, ప్రిన్సీ కుటుంబం కోల్పోయిన తమ తండ్రి (బ్రదర్ ఆలిస్ విక్టర్)ని బట్టి ఆదరణ, సిస్టర్ శశికళకు చెన్నై నుండి హైదరాబాద్‌కు బదిలీ, వివాహం కోసం ఎదురుచూస్తున్న సింగిల్ గ్రాడ్యుయేట్ల కోసం ప్రార్థించండి.

**కూకట్‌పల్లి:** కరోనా పరిస్థితుల్లో ఇంతవరకు దేవుని కాపుదల, క్రమంగా జరుగుతున్న ఇబియస్, ఇజియఫ్‌లను బట్టి, పరిచర్యకు క్రమంగా ఇవ్వగల్గినందుకు, కోవిడ్ అవేర్నెస్ ప్రోగ్రాం, బ్రదర్ బాలకృష్ణ, సిస్టర్స్ భావన, శ్రీలక్ష్మిల వివాహాల్ని బట్టి స్తుతించండి.

ఇంతవరకు దేవుని కాపుదల, జరుగనున్న పరిచర్య, అందరి ఆత్మీయ ఎదుగుదల, బైబిల్ స్టడీస్‌కు హాజరవ్వడానికి ఇబ్బందులు పడుతున్నవారి కొరకు, మెంటరింగ్ చక్కగా జరుగునట్లు, కరోనా మూడవ వేవ్ పరిస్థితుల్లో పిల్లలందరి భద్రత, అవివాహిత, నిరుద్యోగ గ్రాడ్యుయేట్స్, పాంక్రియాటిక్ కాన్సర్‌తో బాధపడుతున్న సిస్టర్ సునీత తండ్రి సంపూర్ణ ఆరోగ్యం, రక్షణ కొరకు ప్రార్థించండి.

**మోతినగర్:** గత సం॥లో దేవుని నడిపింపు, భద్రత, ఇయు, ఇజియఫ్ కమిటీ, సీనియర్ అడ్వైజర్, కోవిడ్ పరిస్థితుల్లో ఇంతవరకు దేవుని కాపుదలను బట్టి స్తుతించండి.

ఇబియస్, బిబియస్, ఇజియఫ్‌లు క్రమంగా, అర్థవంతంగా జరుగునట్లు, విద్యార్థుల ఆత్మీయ ఎదుగుదల, క్యాంపస్‌లో సాక్ష్య జీవితం, గ్రాడ్యుయేట్స్ పరిచర్య, ఉద్యోగం, కుటుంబాలను బ్యాలెన్స్ చేసుకొనునట్లు, ఇయు, ఇజియఫ్ కమిటీలు మంచిగా పనిచేయునట్లు, సిస్టర్ ప్రేమ తల్లి మరియు సోదరుని మంచి ఆరోగ్యం, బ్రదర్ బ్రహ్మం కుటుంబ రక్షణ, బ్రదర్ ఆది తల్లి ఆరోగ్యం, తండ్రి రక్షణ, సిస్టర్ బ్యూలా తల్లి ఆరోగ్యం, తండ్రి రక్షణ కొరకు ప్రార్థించండి.

**జీడిమెట్ల:** ఇంతవరకు దేవుని కాపుదల, భద్రత, జరిగిన బిలీవర్స్ రిట్రీట్‌ను బట్టి స్తుతించండి.

విద్యార్థుల ఫాలోఅప్, విద్యార్థినీ విద్యార్థుల బిబియస్ మరియు ఇబియస్‌లు క్రమంగా, అర్థవంతంగా జరుగునట్లు ప్రార్థించండి.

**హెచ్‌సియూ:** జరిగిన ఇనాగురల్, నూతన కమిటీ ఏర్పాటును బట్టి స్తుతించండి.

హెచ్‌సియూ జోన్‌లో మంచి పరిచర్య జరుగునట్లు, నూతన కమిటీ మెంబర్స్ పరిచర్యలో చొరవ చూపించునట్లు, వారి చదువు, రీసెర్చ్ వర్క్ కొరకు ప్రార్థించండి.

**నాచారం:** బ్రదర్ అమర్, సిస్టర్ శ్యామల కుటుంబానికి దేవుడనుగ్రహించిన బాబు, ఇంతవరకు దేవుని కాపుదల, భద్రతను బట్టి స్తుతించండి.

నూతన విద్యార్థుల పరిచయాలు, విద్యార్థినీల పరిచర్య, సింగిల్ గ్రాడ్యుయేట్స్ భవిష్యత్తు కొరకు ప్రార్థించండి.

**వికారాబాద్:** ఇనాగురల్ మంచిగా జరిగినందుకు స్తుతించండి.

ఔట్‌రీచ్ సెంటర్స్‌లో సువార్తీకరణ, ఇసి మంచిగా జరుగునట్లు, బ్రదర్ అరుణ్ కంటి ఆపరేషన్ కొరకు ప్రార్థించండి.

**ఏయూ జోన్:** క్రమంగా జరుగుతున్న ఇజియఫ్, సిస్టర్ జగదాంబ ఆరోగ్యాన్ని బట్టి స్తుతించండి.

సిస్టర్ మనీష మరియు బ్రదర్ భీముడు కుటుంబం కోవిడ్ నుండి త్వరగా కోలుకునేటట్లు, సిస్టర్ ఆషా రాయ్ ఆరోగ్యం మరియు క్రమంగా తీసుకుంటున్న ఫిజియోథెరపీ కొరకు, విద్యార్థుల పరీక్షలు, ప్రీ–ఇవాంజలిస్టిక్ ప్రోగ్రామ్‌ల నిమిత్తం ప్రార్థించండి.

**ఉత్తర తెలంగాణ**

**రీజినల్ కో–ఆర్డినేటర్:** సహో. కె. శ్రీనివాస్ రావ్

**డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్స్:**

ఆదిలాబాద్ – సహో. ఆర్.రమేష్ (జాన్ వెస్లీ)

కరీంనగర్ – సహో.డి.రాము

**స్టాఫ్:**

కరీంనగర్ – సహో.ఎన్.మోహన్ & సహోదరి స్నేహ లత

స్టాఫ్ ఆన్ ప్రొబేషన్ :ఆదిలాబాద్ – సహో. సి.రఘుపతి

స్టాఫ్ కో–ఆర్డినేటర్ : మంచిర్యాల – సహో. కె.కిరణ్ కుమార్

**చెన్నూర్:** కరోనా పరిస్థితుల్లో ఇంతవరకు దేవుడు మంచి ఆరోగ్యాన్ని దయచేసినందుకు స్తుతించండి.

బిబియస్, ఇబియస్‌లు అర్థవంతంగా, క్రమంగా జరుగునట్లు ప్రార్థించండి.

**ఆదిలాబాద్:** జరిగిన డివిజనల్ ప్రేయర్ మీట్, ఇయు, ఇజియఫ్ కమిటీలను బట్టి స్తుతించండి.

జరగనున్న ఇసిల కొరకు ప్రార్థించండి.

**ఆసిఫాబాద్:** జరిగిన డివిజనల్ ప్రేయర్ మీట్‌ను బట్టి స్తుతించండి.

స్థానిక కాలేజిల్లో పరిచర్యకు ద్వారాలు తెరువబడునట్లు ప్రార్థించండి.

**కాటారం:** జరిగిన గాస్పల్ ఈవినింగ్, క్రమంగా జరుగుతున్న ఉదయకాల ప్రేయర్ సెల్స్, ఇబియఫ్, ఇబియస్, వార్షిక ప్రణాళికను బట్టి స్తుతించండి.

ప్రేయర్ సెల్స్ అర్థవంతంగా జరుగునట్లు, చింతకాని, విలాసాగర్, స్తంభంపల్లి, మహాముత్తారంలలో జరగనున్న ఇబియస్‌లు, పరిచర్యలో విద్యార్థులు మరియు గ్రాడ్యుయేట్స్ చొరవ తీసుకునేటట్లు, పరిచర్య, చదువు, ఉద్యోగం, కుటుంబాల్ని బ్యాలెన్స్ చేసుకునేటట్లు ప్రార్థించండి.

**సౌత్ తెలంగాణ**

రీజినల్ కో–ఆర్డినేటర్: సహో. వెంకన్న
డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్స్: నల్గొండ – సహో. జి.సుందరం
మహబూబ్‌నగర్ – సహో. వెంకటస్వామి
స్టాఫ్:
కోదాడ – సహో.సి.హెచ్. ప్రభాకర్
స్టాఫ్ ఆన్ ప్రొబేషన్: మహబూబ్‌నగర్ – సహో. రాజ్ కుమార్
స్టాఫ్ కో–ఆర్డినేటర్: నల్గొండ – సహో.సుధాకర్

**పెబ్బేర్:** జరిగిన ఇవాంజలిస్టిక్ రిట్రీట్, హాజరైన 16 మందిలో ప్రభువునంగీకరించిన 10 మంది కొరకు, మూడు ఫ్యామిలీస్‌తో ఇజియఫ్ ఆరంభించబడినందుకు. బ్రదర్ క్రాంతి కుటుంబానికి దేవుడు పాపను అనుగ్రహించినందుకు స్తుతించండి.

విద్యార్థినీ విద్యార్థులకు ఫలభరితమైన బైబిల్ స్టడీస్, విద్యార్థినీల పరిచర్య, మరింత గ్రాడ్యుయేట్స్ పరిచర్యలో చేర్చబడునట్లు, ఈ ప్రదేశంలో ఆర్‌ఎస్‌ఎస్ యాక్టివిటీస్ ఎక్కువగా జరుగుతున్నందున దేవుని కాపుదల, భద్రత కొరకు ప్రార్థించండి.

**హుజూర్‌నగర్:** జరిగిన కంబైన్డ్ గ్యాదరింగ్, వ్యక్తిగత సువార్తీకరణ, గాస్పల్ ఈవినింగ్, ఫాలోఅప్స్, ప్రేయర్ వాక్స్‌ను బట్టి స్తుతించండి.

ఫాలోఅప్‌కు వచ్చిన వారు ఇసికి వచ్చులాగున, విద్యార్థినీల ఇసి వెన్యూ, స్పీకర్స్ కొరకు, బిబిఎస్, ఇబియస్, ఇజియఫ్‌లు అర్థవంతంగా జరుగునట్లు ప్రార్థించండి.

**వనపర్తి:** వార్షిక ప్రణాళిక, నూతన కమిటీ, ఇనాగురల్, కమిటీ మెంబర్స్ ఓరియంటేషన్ మంచిగా జరిగినందుకు స్తుతించండి.

లివర్ సమస్యతో బాధపడుతున్న బ్రదర్ రంగస్వామి తల్లి కొరకు, బైబిల్ స్టడీస్, యంపిసిలు అర్థవంతంగా జరుగునట్లు, అందరి ఆత్మీయ ఎదుగుదల, సింగిల్ గ్రాడ్యుయేట్స్ భవిష్యత్తు, జరగనున్న పరిచర్య కొరకు ప్రార్థించండి.

**జడ్చర్ల:** నూతన కమిటీ, వార్షిక ప్రణాళికను బట్టి స్తుతించండి.

నూతన కమిటీ, పరిచర్య, వార్షిక ప్రణాళిక నెరవేర్పు, నూతన కాంటాక్ట్స్ కొరకు ప్రార్థించండి.

**కోదాడ:** నూతన కమిటీ, అందరి ఆరోగ్యాన్ని బట్టి స్తుతించండి.

గాస్పల్ ఈవినింగ్, ఇసి, జరగనున్న సువార్త పరిచర్య మరియు ఫాలోఅప్స్ కొరకు ప్రార్థించండి.

**మిర్యాలగూడ:** ఈ కోవిడ్ పరిస్థితుల్లో ఇంతవరకు దేవుని నడిపింపు, భద్రత, శామ్యుల్‌కు హైదరాబాద్‌లో డిప్లొమా సీటు వచ్చిన దాన్ని బట్టి స్తుతించండి.

విద్యార్థుల చదువు, ఆత్మీయ ఎదుగుదల, విద్యార్థినీ విద్యార్థుల బైబిల్ స్టడీస్ అర్థవంతంగా జరుగునట్లు, ఇసికు విద్యార్థుల సిద్ధపాటు కొరకు ప్రార్థించండి.

**ఈస్ట్ తెలంగాణ**

రీజినల్ కో–ఆర్డినేటర్: సహో.వేణు
డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్స్:
ఖమ్మం – సహో.సుధాకర్
వరంగల్ – సహో.టి.నాగరాజ్
స్టాఫ్:
వరంగల్ – సహో.జి.సందీప్ & సహోదరి సుమ సింధూరి
స్టాఫ్ కో–ఆర్డినేటర్: ఖమ్మం – సహో.పి.నాగేశ్వరరావు

**వరంగల్:** ఇంతవరకు దేవుని నడిపింపు, కాపుదలను బట్టి స్తుతించండి.

మూడవ వేవ్ పరిస్థితుల్లో అందరి భద్రత, జ్వరం, దగ్గుతో బాధపడుతున్న సిస్టర్ కీర్తన తల్లి, సోదరి కొరకు, పరీక్షలు రాస్తున్న మరియు ఉద్యోగ ప్రయత్నాల్లో ఉన్న విద్యార్థుల కొరకు, హాస్టల్ విద్యార్థులు, కమిటీ మెంబర్స్, పరిచర్యలో విద్యార్థుల చొరవ, అవివాహిత, నిరుద్యోగ గ్రాడ్యుయేట్స్ కొరకు ప్రార్థించండి.

**వెస్ట్ తెలంగాణ**

రీజినల్ కో–ఆర్డినేటర్: సహో. ఆర్. వినయ్ కుమార్
డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్స్: నిజామాబాద్ – సహో. బి. విజయ్ కుమార్
మెదక్ – సహో. ఇమ్మాన్యుయేల్
స్టాఫ్:
సంగారెడ్డి – సహో.యన్.శ్రీనివాస్ & సహోదరి ఉష
కామారెడ్డి–సహో.సి.సిహెచ్.నాగరాజ్

**పటాన్‌చెరువు:** క్రమంగా జరుగుతున్న బైబిల్ స్టడీస్‌ను, ఇసికి విద్యార్థుల సిద్ధపాటును బట్టి స్తుతించండి.

ఫాలోఅప్, ఇయు, ఇజియఫ్ బైబిల్ స్టడీస్ క్రమంగా జరుగునట్లు, అందరి భద్రత కొరకు ప్రార్థించండి.

**సంగారెడ్డి:** ప్రతిరోజు ఉదయం, సాయంత్రం జరుగుతున్న ప్రార్థనలను బట్టి, సిస్టర్ హేమ మరియు బ్రదర్ రవికిరణ్ కుటుంబానికి దేవుడనుగ్రహించిన బాబు, విద్యార్థినీ విద్యార్థులకు జరిగిన ఇసిని బట్టి స్తుతించండి.

ఇజియఫ్, ఇబియస్, బిబియస్‌లు అర్థవంతంగా జరుగునట్లు, స్టాఫ్ కుటుంబం, సదాశివపేట, జోగిపేటలను రీచ్ అగునట్లు ప్రార్థించండి.

**నిజామాబాద్:** దేవుని కాపుదల, బ్రదర్ నాగరాజు (స్టాఫ్) వివాహం, రెగ్యులర్, అర్థవంతమైన బైబిల్ స్టడీస్, బ్రదర్ ధనుంజయ తల్లి కోవిడ్ నుంచి కోలుకుంటున్న దానిని బట్టి స్తుతించండి.

సిస్టర్ జ్యోతి పోశెట్టి సుఖ ప్రసవం, బ్రదర్ ధనుంజయ్ తల్లి పోస్ట్ కోవిడ్ నుండి పూర్తిగా కోలుకొనునట్లు, బ్లామీ (బ్రదర్ హనోక్ కుమార్తె) నీట్, ఎంసెట్ ఫలితాలు, నిరుద్యోగ గ్రాడ్యుయేట్లు, ఎస్ఎస్‌సి, ఇంటర్ చదువుతున్న గ్రాడ్యుయేట్ పిల్లలు, ఔట్ గోయింగ్ విద్యార్థుల భవిష్యత్తు, సహవాసం, భౌతికంగా జరుగుతున్న బైబిల్ స్టడీస్‌లో దేవుని కాపుదల కొరకు ప్రార్థించండి.

## Premier institutes

1. Praise God for contact at IIIT Hyderabad.
2. Praise God for continuous Bible study for premier institute students.
3. Pray for IICT research scholars three students back at homes having challenging times.
4. Pray that we may have a University program.
5. Pray for good ministry at IIT Hyderabad, exclusive Bible studies at Urdu university, BITS, EFLU, NALSAR.
6. Pray for like-minded individuals to form into groups and pray for institutions every week in every Division where we have Premier institutes, especially Warangal.

## Urban Students Department

1. Praise God for the regular Bible studies at Bowenpally and Tarnaka.
2. Praise God for Teens Bible in AU graduate kids.
3. Pray for teens' weekly Bible studies to be meaningful.
4. Pray for Senior students and graduates who can accept students as they are.
5. Pray for the formation of Teams.

## Neighbors

1. Praise God for the core meeting on 9th Sep.
2. Pray for pre-evangelistic effort and the topic to be finalized.
3. Pray for the monthly prayer meeting in the early mornings from 6.30 a.m to 7.30 am.
4. Pray for Bharath who is working as a missionary in Assam.
5. Pray for the burdened people to join for prayer.

## FIS: International Students

1. Praise God for the meetings with the students every week.
2. Pray that God may open doors to break new grounds.
3. Pray that we may have a refresher program for international students.
4. Pray that students who have gone to their countries should have good fellowship and settlement in life.
5. Planning for like-minded individuals to form a team and pray for institutions every week.



### ప్రియమైన విద్యార్థి వెలుగు పాఠకులకు విజ్ఞప్తి

నవంబర్ నెలలో వచ్చే ప్రార్థనాంశాలకు అక్టోబర్ 15వ తారీఖు లోపల ఇ.యు, ఇ.జి.యఫ్‌కు చెందిన ప్రాముఖ్యమైన రెండు స్తుతి మరియు రెండు ప్రార్థనాంశాలను మాత్రమే వివి ప్రేయర్ పాయింట్స్ లింక్ ద్వారా పంపించగలరు. రచనపై ఆసక్తి కలిగిన వారు తమ వ్యాసములు, కథలు, కవితలు editorvv2018@gmail.com కు పంపించగలరు.



# నా ప్రాణమా నీవు ఏల క్రుంగియున్నావు?

**– సత్యవేలు**

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీలో యం.టెక్ చేస్తున్న కరీంనగర్ జిల్లా వాసి మౌనిక ఆగష్టు 23, 2021 సాయంత్రం తన హాస్టల్ రూమ్ లో సూసైడ్ చేసుకొని అనుమానాస్పద స్థితిలో చనిపోయింది. మనలను ఎంతో బాధపెట్టిన వార్త ఇది. మానసిక వేదన, ఓటమి, తిరస్కారం, ఆర్థిక పరిస్థితులు, ఒత్తిడి, ఆరోగ్య పరిస్థితులు మౌనిక చావుకి ఇంకేమైనా అయి ఉండవచ్చు. తాను తీసుకున్న నిర్ణయం సరైనది కాదు. ఎందుకంటే ఆత్మహత్య సమస్యలకు పరిష్కారం కాదు, మానవ జీవితంలో అందరికి ఏదో ఒక సమయంలో మౌనిక ఎదుర్కొన్న సమస్యలే ఎదురవుతాయి. కానీ సమస్యలకు ఎదురీది గెలవడానికి మార్గాలు అన్వేషించవలసింది. దీనికి కారణం తన సమస్యకు జవాబైన క్రీస్తు మార్గం పరిచయం కాకపోవడం, లేక పరిచయమైనా నమ్మకపోవడమో అయ్యుండాలి. ఇలా చాలామంది యవ్వనస్తులు జీవితాన్ని అర్థాంతరంగా ముగిస్తున్నారు. వారు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం తెలియక సతమతమవుతున్నారు. జరభద్రం సుమా! మానవాళి సమస్యలకు జావాబైన క్రీస్తుని ఎరిగి కూడా చాలామంది ఒంటరితనాన్ని, ఓటమిని, ప్రాణ భయాన్ని, తిరస్కారాన్ని జయించలేక పోతున్నారు. మరి ముఖ్యంగా ఈ పాండమిక్ టైంలో చాలా మంది విశ్వాసులు ఉద్యోగం కోల్పోవడము, ఆర్థిక పరమైన సమస్యలు, సగం జీతాలు, జీతాలు రాకపోవడం, ఉద్యోగాలు కోల్పోవడం, కరోనాకి గురిఅవడము మరియు తెలియని భయాలు వంటి పరిస్థితుల వలన నిరాశ నిస్పృహలకు గురవుతున్నారు." Disappointment and Depressions can grow in any season in human heart". వీటిని పెంచి పోషించడానికి ఎలాంటి ప్రయత్నాలు అవసరం లేదు. పైకి మాత్రం భక్తి కలిగివుండి దాని శక్తిని ఎరుగనటువంటి వారిలో, శక్తిని పొందుకోలేని వారిలో ఈ నిరాశ పుష్కలంగా పెరుగుతుంది. ఇయు, ఇజియఫ్ సభ్యులమైన మనం జాగ్రత్తపడదాం. దీనికి విరుగుడు క్రీస్తు నందు విశ్వాసమే. ఈ విశ్వాసం పెంపొందించుకోవాలంటే జీవ వాక్యం మన హృదయాలలో సమృద్ధిగా ఉండాలి. విశ్వాస సహితమైన ప్రార్థన రోగిని స్వస్థపరుస్తుంది అంటే మనలోని నిరాశ నిస్పృహలను కూడా దూరం చేస్తుంది. అనుదిన మౌనధ్యాన సమయం విషయం లోను, సహవాసం విషయంలోనూ శ్రద్ధవహించాలి. సమస్యలు, సవాళ్లు మనలోని విశ్వాసాన్ని బలపరుస్తూ

దేవుని కృపాసనం యొద్దకు నడిపిస్తాయన్న విషయాన్ని మరువకూడదు. సమస్యలు రాగానే భయపడకుండా దావీదు వలె దేవుని వైపు చూడాలి. "నా ప్రాణమా, నీవు ఏల క్రుంగియున్నావు? నాలో నీవేల తొందరపడుచున్నావు? దేవునియందు నిరీక్షణ యుంచుము. ఆయనే నా రక్షణకర్త అనియు నా దేవుడనియు చెప్పుకొనుచు ఇంకను నేను ఆయనను స్తుతించెదను" (కీర్తన 42:5). కల్దీయుల దేశంలో ఇశ్రాయేలు ప్రజల హృదయం కృంగియున్నప్పుడు ఆదరణకరమైన మాటలు దేవుని దగ్గర నుండి వచ్చాయి. "సొమ్మసిల్లినవారికి బలమిచ్చువాడు ఆయనే శక్తిహీనులకు బలాభివృద్ధి కలుగజేయువాడు ఆయనే" (యెషయా 40:29). ఇబ్బందికరమైన పరిస్థితులు ఎదురైనా కృంగిపోకుండా ఉండవచ్చు. పౌలు తన జీవితంలో ఎదురైన సమస్యల నుండి మనతో మాట్లాడుతున్నాడు. "ఎటుబోయినను శ్రమపడుచున్నను ఇరికింపబడు వారము కాము; అపాయములో నున్నను కేవలము ఉపాయము లేనివారము కాము; తరుమబడుచున్నను దిక్కులేనివారము కాము; పడద్రోయబడినను నశించువారము కాము" (2 కొరింథీ 4:8-9). "కావున మేము అధైర్యపడము; మా బాహ్య పురుషుడు కృశించుచున్నను, ఆంతర్యపురుషుడు దినదినము నూతన పరచబడుచున్నాడు" (2 కొరింథీ 4:16). కాబట్టి మన హృదయాలలో నిరాశ నిస్పృహల వంటి వాటికి తావు ఇవ్వకుండా విశ్వాసంలో బలపడుదాం. దేవునితో నడుద్దాం, బలహీనులను బలపరుచుదాం. అట్టి కృపను దేవుడు దయచేయును గాక! •

**సత్యవేలు, హైదరాబాద్**

## సాక్ష్యం



**నా** పేరు యేసుదాస్ బాడిదల, రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి మండలం, ప్రొద్దుటూరు గ్రామంలో నామకార్థ క్రైస్తవ కుటుంబంలో జన్మించాను. రక్షింపబడక మునుపు నా జీవితం అన్ని వ్యసనాలకు లోనైంది. వీటికి తోడుగా గర్వం, అతిశయం, చెడు స్నేహాలు. క్రైస్తవ కుటుంబానికి కళంకం లాంటి నన్ను దేవుడు 12-10-1995 న హెబ్రోన్ యూత్ క్యాంప్‌లో "ఇంత గొప్ప రక్షణను మనం నిర్లక్ష్యం చేసిన యెడల ఏలాగు తప్పించుకొనగలం" (హెబ్రీ 2:3) అనే వాక్యం కలిగిన బ్యానర్ ద్వారా దేవుడు నన్ను రక్షించాడు. ఆ దినం నేను మరువలేనిది. ఎందుకంటే నిష్ప్రయోజకుడనైన నన్ను ప్రయోజకునిగా మార్చాడు.

యుఇయస్ఐ పరిచర్య నాకు 1996లో ఇంటర్మీడియెట్ చదివేటప్పుడు మా సోషల్ టీచర్ నళిని పాల్ గారి ద్వారా పరిచయమైంది. అక్కడ బాయ్స్ ఇబియస్‌ను ప్రారంభించి, కొనసాగించడానికి మచిలీపట్నం సిహెచ్.యేసుదాస్ అన్న, తన రూంమేట్స్ ప్రయాస నన్నెంతో ప్రోత్సహించింది. తర్వాత డి.ఫార్మసీ చదవడానికి వనపర్తి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో చేరడం, బ్రదర్ రాములు గారితో కలిసి పరిచర్యలో పాల్గొనడం చాలా సంతోషం.

దేవుడు తన కృపను బట్టి అప్పటి వికారాబాద్ విద్యార్థి అయిన సిస్టర్ సుజాతను నా జీవిత భాగస్వామిగా దయచేసి, కుటుంబంగా ఇయు/ఇజియఫ్ పరిచర్యలో ప్రస్తుతం పాలుపొందడానికి సాయం చేస్తున్న దేవునికి హృదయపూర్వక వందనాలు. పరిచర్యలో నా భార్య సహకారం ఎంతో విలువైనది. తను ఉపాధ్యాయు రాలిగా పనిచేస్తూ కుటుంబాన్ని, పరిచర్యను బాలెన్స్ చేసుకుంటూ బాధ్యతలను చక్కగా నిర్వహించడం నన్నెంతో ప్రభావితం చేసింది.

నేను కూడా సంఘ పరిచర్య, ఇయు పరిచర్యతో పాటు కొంతమందిని మెంటారింగ్ చేసే కృపను దేవుడిచ్చాడు. ఇయు పరిచర్యలో ముఖ్యంగా తగ్గింపు, దీనత్వం, వ్యక్తిగత సువార్తీకరణ, మెంటరింగ్ నాకు బాగా నచ్చిన అంశాలు.

ప్రస్తుతం నేను చేస్తున్న పరిచర్య, దానికెంతో అనుకూలంగా దేవుడిచ్చిన సొంత గృహాన్ని బట్టి, గుణవతియైన భార్యను బట్టి దేవున్ని స్తుతిస్తున్నాను.

బ్యాలెన్స్‌డ్ లైఫ్, ఉద్యోగం పర్మినెంట్ కావడానికి, కుటుంబంగా మంచి సాక్ష్యం కలిగియుండునట్లు ప్రార్థించగలరు. •

**యేసుదాస్ బాడిదల,** ప్రొద్దుటూరు, శంకర్ పల్లి మండలం, రంగారెడ్డి జిల్లా

# ప్రార్థనలో బలవంతుడు

## డేవిడ్ బ్రెయినార్డ్

## (1718-1747)



- రూత్ వినయ్

"డేవిడ్ మేమంతా అడవిలోకి వెళ్తున్నాం, నువ్వు కూడా మాతో రా, అందరం కలిసి సరదాగా వెళ్దాం" అని అడిగారు అతని మిత్రులు. "నేను అంత దూరం రాలేను" అని నెమ్మదిగా జవాబిచ్చాడు డేవిడ్. స్నేహితు లందరితో కలిసి వెళ్లాలని ఉన్నా, తన బలహీనతను గుర్తెరిగిన డేవిడ్ ఆ విధంగా రాలేనని చెప్పాడు. ఉత్సాహానికి ప్రతిరూపంగా ఉన్న తన మిత్ర బృందాన్ని చూసి నిట్టూర్చాడు డేవిడ్ బ్రెయినార్డ్. ఎందుకు తనకి ఇంత బలహీనత? జీవితాంతం అనారోగ్యం గానే ఉండాలా? తన జీవితం పట్ల దేవుని సంకల్పం ఏ విధంగా ఉన్నదో? అంటూ తన మనసులో ప్రశ్నించుకున్నాడు డేవిడ్.

### బ్రెయినార్డ్ బాల్యం

1718వ సంవత్సరం ఏప్రిల్ 20వ తేదీన అమెరికా దేశంలో జన్మించాడు డేవిడ్ బ్రెయినార్డ్. డేవిడ్ బాల్యం నుండి బలహీనుడుగా ఉండేవాడు. తన తోటి బాలుర వలె చలాకీగా, ఉత్సాహంగా ఆడలేక పోయేవాడు. ఆ లేత వయసులోనే ఆత్మ, మరణాంతర జీవితం గురించి ఆలోచించేవాడు. తన హృదయంలో సంతోషం ఉండాలని, మరణిస్తే పరలోకం చేరాలని ఆశించేవాడు. అయితే మారుమనస్సు గురించి అతనికి తెలియదు. తొమ్మిదేళ్ల వయసులో తండ్రిని, 14 ఏళ్ల వయసులో తల్లిని పోగొట్టుకుని అనాథ అయిన డేవిడ్ నిరాశావాదిగా మారి మతాశక్తిని కోల్పోయాడు.

### ఆత్మీయ చైతన్యం

చెడు స్నేహాలకు దూరంగా ఉంటూ, రహస్య ప్రార్థనలో, బైబిల్ చదవడంలో సమయం గడపటం అలవాటు చేసుకున్నాడు. కొందరు యవ్వనస్తులు కలిసి ప్రతి ఆదివారం బైబిల్ స్టడీలను నిర్వహించేవారు. క్రీస్తును వ్యక్తిగతంగా ఎరుగని వాడైనా, తన స్వనీతిని బట్టి ఎంతో తృప్తి పొందేవాడు. ఒకనాడు హఠాత్తుగా దైవోగ్రతను గురించిన భయం తనను కుదిపి వేయగా, భయకంపితుడై తాను చేస్తున్న మతాచారాలను మరీ శ్రద్ధతో ఆచరించేవాడు. పాపభీతి వెంటాడగా, తన స్వనీతి క్రియలకు ఎక్కువ ప్రాధాన్యత నిచ్చి జీవితంలో క్రీస్తును ప్రభువుగా అంగీకరించక ఆత్మీయ అంధత్వంలో ఉన్న తరుణంలో పరిశుద్ధాత్ముని కృప వలన తన 21వ యేట క్రీస్తును తన స్వంత రక్షకునిగా అంగీకరించాడు. ఆత్మీయ అంధత్వంలో ఏది సత్యమో, ఏది నిత్యమో ఎరుగని దశనుండి ఆత్మీయ చైతన్యంలోకి దేవుడు నడిపించాడు.

### కళాశాల విద్యార్థిగా బ్రెయినార్డ్

మారుమనస్సు పొందిన రెండు నెలల తర్వాత ఏల్ కళాశాలలో చేరాడు డేవిడ్. కళాశాలలోని ఆకర్షణల్లో, శోధనల్లో పవిత్రమైన జీవితం జీవించడం అసాధ్యమేమోనని భయపడి ప్రార్థన, వాక్యధ్యానంలో ఎక్కువ సమయం గడిపేవాడు. ఒంటరిగా దైవ సన్నిధిలో గడపడంలోని ఆత్మీయ మేలు ఎరిగినందున **"దేవుని సన్నిధిలో ఒక గంట, ఇహలోక భోగాలన్నిటి కంటే ఎంతో అద్భుతమైన అనుభవం"** అని చెప్పేవాడు. ఎంతో శ్రమపడి చదివి తరగతిలో ఉన్నత శ్రేణి విద్యార్థిగా రాణించే వాడు. శారీరక బలహీనత తన విద్యాభ్యాసానికి ఆటంకంగా ఉండేది. కఠిన శ్రమ వలన బలహీనుడుగా ఉన్న డేవిడ్‌ను ఉపాధ్యాయులు విశ్రాంతికై ఇంటికి వెళ్ళమని సలహా ఇచ్చేవారు. ఆ బలహీనత క్షయవ్యాధికి దారితీసింది. తన బలహీనతలో మరి ఎక్కువగా దైవ సన్నిధిని ఆశించేవాడు. తన విద్య ముగించి క్రీస్తు పరిచారకుడిగా జీవించాలని తీర్మానించుకున్నాడు.

### రెడ్ ఇండియన్ల మధ్య పరిచర్య

కాలేజీలో విద్యనభ్యసిస్తున్న సమయంలో కొన్ని దురదృష్టకరమైన సంఘటనల వలన మూడవ సంవత్సరం చదువును ఆపివేయవలసి వచ్చింది. డిగ్రీని అవార్డు చేసే దినాన "ఈనాడు నేను నా డిగ్రీ తీసుకొనవలసి ఉంది, కానీ అది దేవుని దృష్టికి అనుకూలమైనది కాదని" తన డైరీలో వ్రాసుకున్నాడు. దానిని బట్టి ఎంతో నిరాశ చెందాడు. క్రీస్తు రక్షణ నెరుగక పాపాంధకారంలో జీవిస్తున్న ప్రజల పట్ల ప్రత్యేక ఆసక్తి కలిగి, వారి రక్షణార్థం ఎంతో సమయం ప్రార్థనలో గడిపేవాడు. అమెరికన్ ఇండియన్లు లేక రెడ్ ఇండియన్లు అని పిలవబడే ప్రజలకు రక్షణ సువార్తను అందించాలని ఎంతో ఆశించి ప్రార్థించేవాడు.

న్యూయార్క్ పట్టణంలో ఉన్న దేవుని సేవకుడొకరు "అమెరికన్ ఇండియన్ల మధ్య సేవ చేయడానికి ఒక మిషనరీని పంపాలని ఆశిస్తున్నాం. నీ సహాయాన్ని మేమెంతో గౌరవిస్తాం" అని వ్రాశాడు. వారి మధ్య సేవ కొరకు వెంటనే వెళ్లాలని ఆశగా ఉన్నా, ఆ ప్రాంతంలోని అరణ్యాలలో, నదుల్లో ప్రయాణం చేయగల శారీరక దారుఢ్యం లేనందున వెనుకంజ వేసాడు. **"ఒకవేళ దేవుడు ఆ ప్రాంతంలో సేవకై నిన్ను ఏర్పరచుకుంటే, నీకు తగిన బలాన్ని ఆయనే ఇస్తాడని"** డేవిడ్ స్నేహితులు ప్రోత్సహించారు. అందువల్ల రెడ్ ఇండియన్ల మధ్య పరిచర్య చేయాలని తీర్మానం చేసుకున్నాడు డేవిడ్ బ్రెయినార్డ్.

**"ప్రభువు మహిమార్థమై ఆయన సేవలో నా జీవిత సమస్తాన్ని ధారపోస్తానని"** తన ఇరువది నాలుగవ జన్మ దినాన డైరీలో రాసుకున్నాడు. అదే రీతిగా మరుసటి సంవత్సరం, రెడ్ ఇండియన్ల మధ్య సేవ చేయడానికి బయలుదేరాడు. తన దగ్గరున్న పుస్తకాలు, బట్టలు అన్ని అమ్మివేసి సర్వసంగ పరిత్యాగిలా, తానెంతో ఎదురుచూసిన పరిచర్యను ఆరంభించాడు. సేవలో తన అనుభవాలను, సాహస కృత్యాలను డైరీలో రాసుకునేవాడు.

### సేవా పొలములో డేవిడ్ బ్రెయినార్డ్

డేవిడ్ బ్రెయినార్డ్ ఈ ప్రాంతంలో కనీస జీవితావసరాలకు కూడా శ్రమపడాల్సి వచ్చేది. తరచూ చలి, ఆకలి బాధలకు గురవుతూ, వీలున్నప్పుడు గుర్రం మీద లేక కాలినడకను వెళ్లి ప్రజలను దర్శించేవాడు. ఎక్కడో మారుమూల అరణ్యంలో, పర్వత లోయల్లో ఉన్నవారి దగ్గరికి వెళ్లడం చాలా శ్రమ, అపాయంతో కూడిన ప్రయాణం. అడవి జంతువులు, కాలు జారితే కూరుకుపోయే ఊబి, లోతైన లోయ, అడుగడుగునా ప్రమాదం పొంచి ఉండే ఈ పర్వత ప్రాంతంలో ప్రయాణమే ప్రాణాంతకం. శారీరకంగా బలహీనుడైనా ఆత్మీయ శక్తి తన అడుగులను బలపరచడం గమనించాడు. దేవునిపై భారం వేసి తన ప్రయాణాన్ని కొనసాగించేవాడు. తన తర్జుమా చేయు వ్యక్తితో కలిసి ఒకనాటి రాత్రి పర్వత మార్గంలో ప్రయాణిస్తుండగా రాళ్ల మధ్యలో కాలు చిక్కుకున్నందున గుర్రం బాధతో అతనిని క్రింద పడేసింది లోతైన లోయలో పడవలసిన డేవిడ్ త్రుటిలో అపాయం నుండి తప్పించుకున్నాడు.

బ్రెడ్ కొరకు పది లేక పదిహేను మైళ్ల దూరం ప్రయాణించవలసి వచ్చేది. దానిని తానున్న స్థలానికి తెచ్చుకొని తినబోయే సరికి కొన్నిసార్లు బూజు పట్టేది. ఎన్నోసార్లు అదికూడా దొరకడం కష్టం అయ్యేది. చిన్న బల్ల చెక్కలపై గడ్డి పరచుకుని పడుకునేవాడు. ఒంటరితనం మరీ కృంగదీసేది. ప్రార్థనా సహవాసం, సేవలో తన సమస్యలను చెప్పుకోగల మిత్రులు గానీ లేకపోవడం వలన దైవ సన్నిధిలోనే నాకు ఆదరణ' అని వ్రాసుకున్నాడు. తర్జుమా చేసే వ్యక్తి ఒక్కడే, డేవిడ్ అనుచరుడు మరియు అంతరంగిక మిత్రుడు.

ప్రపంచంలోని అనేక ఆటవిక జాతులలాగే రెడ్ ఇండియన్లు కూడా మూఢాచారాలకు, అంధ విశ్వాసాలకు బానిసలు. ప్రకృతిలో కనిపించే ప్రతి వస్తువును, ప్రాణిని పూజించే వారు. డేవిడ్‌ను ద్వేషించిన మాంత్రిక గురువులు హాని చేయాలని ప్రయోగించిన తాంత్రిక శక్తులు ఏమి పని చేయక పోవడం చూసి జంకారు. సర్వోన్నతుడైన దేవుని గురించి యేసు ప్రభువును గూర్చి సాక్ష్యం ఇచ్చాడు డేవిడ్. జంతు చర్మాలు గవ్వలు ధరించుకొని తమ పురాతన దేవతల గురించి ప్రచారం చేస్తున్న ఒక ఇండియన్ పూజారితో పరిచయం చేసుకుని యేసు ప్రభుని గురించి చెప్పగా ఇంకా ప్రేమగల పరలోకపు

తండ్రి ఉండగా క్షుద్రదేవతలను ఎందుకు పూజించాలని అతడు తన మనస్సు మార్చుకుని క్రీస్తును అనుసరించాడు.

ఆరు బయట పెద్ద మంట వేసి దాని చుట్టూ రెడ్ ఇండియన్ యుద్ధవీరులు, పూజారులు చేరి చేసే యుద్ధ నాట్యం వీరికి ఎంతో ప్రీతికరమైనది. పొదలమాటున ఉండి దాన్ని చూసేవాడు డేవిడ్. రాత్రంతా కొనసాగే ఆ నృత్యం పూర్తి అయ్యి ,అలసిన వారికి మరుసటి రోజు క్రీస్తు రక్షణ సందేశాన్ని ప్రకటించేవాడు.

వ్యక్తిగతంగా తనకు ఎన్ని శ్రమలు, సమస్యలు ఉన్నా, రెడ్ ఇండియన్ల రక్షణకే ప్రథమ ప్రాధాన్యత ఇచ్చేవాడు. అడవిలోకి ఒంటరిగా వెళ్లి వారి కొరకు ఉపవాసం ఉండి కన్నీళ్ళతో ప్రార్థించేవాడు. వారు క్రైస్తవ్యం పట్ల చూపిస్తున్న వ్యతిరేకతను చూసి ఎన్నోసార్లు నిరాశ చెందేవాడు. **"నా జీవితంలో, హృదయంలో పవిత్రత కలిగి ఉండాలని, అన్యజనులు క్రీస్తును అంగీకరించాలనేది నా జీవితంలో అత్యంత ప్రధానమైనది" మరొక చోట " నేను ఎలా జీవించినా, ఎన్ని ప్రమాదాలను ఎదుర్కొన్ననూ అనేకులను ప్రభువు దగ్గరకు నడిపించగలిగితే అదే పదివేలు అని"** తన డైరీలో రాసుకున్నాడు.


ఎంతో అనారోగ్యానికి, శారీరక బలహీనతకు గురవుతూనే తన సేవలను కొనసాగించేవాడు. ఆరుబయట నేలమీద పడుకోవాల్సి వచ్చినప్పుడు, తరచుగా జ్వరంతో పీడింపబడుతూ రక్తం కక్కేటంత బలహీనుడు అయ్యేవాడు. దినాల తరబడి జ్వరపీడితుడై నీరసించి కదలలేని స్థితిలో పడకలో ఉండేవాడు. ఒక్కమాటలో చెప్పాలంటే, వారు ఆత్మీయ వెలుగు బాటలో నడవాలని తన జీవితాన్ని కొవ్వొత్తిలా కాల్చాడు. తన స్వస్థలంలో, విద్యావంతులు, ధనికులున్న సంఘాలకు కాపరిగా పిలిచినా వెళ్లలేదు. డేవిడ్ చేసిన కన్నీటి ప్రార్థనలు, ఉపవాస ప్రార్థనలు, తన్నుతాను ఉపేక్షించుకొని చేసిన సేవను దేవుడు ఆశీర్వదించాడు. 1745 సంవత్సరంలో డేవిడ్ బ్రెయినార్డ్ పరిచర్య అద్భుత రీతిగా ఫలించి, ఎందరో రెడ్ ఇండియన్లు ప్రభువును తమ రక్షకునిగా అంగీకరించారు. **'దైవ గ్రంథం పట్టుకున్న తెల్ల బోధకుడని'** వారు పిలిచేవారు. డేవిడ్ బోధలు వినడానికి చిన్న పిల్లలు కూడా రావడం ప్రారంభించారు. వారి కొరకు ఆయన పాఠశాలలు ప్రారంభించి వారికి వ్యవసాయం ఇతర పనులలో శిక్షణనిస్తూ క్రీస్తు ప్రభువు గురించి బోధించేవాడు.

### ముగింపు

డేవిడ్ జీవించింది కొద్దికాలమే, అయినా సంపూర్ణంగా దేవునికే సమర్పించబడిన ఆయన జీవితాన్ని దేవుడు ఎంతో ప్రయోజనకరంగా దీవించాడు. తన 29 ఏళ్ల వయస్సులో, ఆరోగ్యం క్షీణిస్తున్న క్షణాల్లో కూడా ప్రభువును ప్రకటిస్తూ 1747వ సంవత్సరం అక్టోబర్ 9వ తేదీన, ఆ పరమ ప్రభువు సన్నిధికి చేరుకున్నాడు. ఆయన మరణానంతరం, ఆయన దినచర్య, జీవితచరిత్ర చదివిన ప్రేరణతో విలియం కేరి, హెన్రీ మార్టిన్ వంటి వారు విదేశాల్లో మిషనరీ పరిచర్య నిమిత్తం ప్రోత్సహించబడ్డారు. యుఇయుస్ఐలోని విశ్వాస విద్యార్థులు కూడా డేవిడ్ బ్రెయినార్డ్ వలె దేవుని పిలుపుకు లోబడి మిషనరీ పరిచర్య కొరకై సిద్ధపడాలని కోరుకుంటున్నాను. •

(పై వ్యాసం 'ఇండియన్ ఇవాంజిలికల్ మిషన్' వారు ప్రచురించిన 'సిలువ వీరులు' అను పుస్తకం మరియు ఇంటర్నెట్ వనరుల ఆధారంగా వ్రాయబడింది)

**రూత్ వినయ్,** గ్రాడ్యుయేట్, కూకట్‌పల్లి




UESI-TS President Mr.N.Sunil Kumar released English newsletter **Campus Connect** on October 2nd, 2021 for the edification of English speaking students, graduates and all Staff across Telangana State.

కథానిక



# ప్రార్థన నేర్పుమయా!

– వి.శ్యామలా కృపారావు,

కాలేజీ బస్సు దిగి ఇంటి దారి పట్టాను. ఎప్పుడూ తెలియని చింత, చిరాకు మనసులో గందరగోళం సృష్టిస్తుంది. దీనికి తోడు ఉన్నట్లుండి వాతావరణం మారిపోయి క్షణాలలో మబ్బులు కమ్మి సన్నని వాన మొదలై దిక్కులు పిక్కటిల్లేలాగా ఉరుములతో అంతకంతకూ వాన ఎక్కువవుతూ ఉంది నా ఆలోచనలు లాగానే. దాన్నే మాత్రం లెక్క చేయకుండా నడుస్తూనే ఉన్నాను. తలపైన పడి కళ్ళకు అడ్డం పడుతున్న వాన నీటిని తుడుచుకుంటూ ఇల్లు చేరాను.

అమ్మ టీవిలో న్యూస్ వింటూ కిచెన్‌లో పనిచేసుకుంటూ ఉన్నట్లుంది. టీవిలో న్యూస్ నడుస్తున్నాయి. లోపలికి వచ్చి టీవిలో స్క్రోల్ అవుతున్న న్యూస్‌ను చూస్తున్నా. డ్రగ్స్ కేసులో పట్టుబడ్డ షారుక్ ఖాన్ కుమారుడు, బైక్ మీద వెళ్తూ మహిళ మెడలో గొలుసు దొంగలించిన ఇంజనీరింగ్ విద్యార్థులు. మద్యం మత్తులో కారు నడుపుతూ, అడ్డుకున్న ట్రాఫిక్ పోలీసులతో వాగ్వాదానికి దిగిన యువతి. ముగ్గురిని వివాహం చేసుకున్న కిలాడి మహిళ అరెస్ట్. రేస్ బైక్‌పై అతివేగంతో దుర్గం చెరువు వంతెన మీద వెళ్తూ యాక్సిడెంట్ అయి అపస్మారక స్థితిలో సెలెబ్రెటీ.

వీరంతా విలాసవంతమైన జీవితానికి, మద్యానికి, మాదక ద్రవ్యాలకు లోనై నేరాలు చేస్తున్న విద్యార్థులు, యవ్వనసస్థులు అని పోలీస్ దర్యాప్తులో తేలింది. ఇవన్నీ చూసి మనసులో మరింత బాధ కలిగింది. ఆ ఆలోచనతోనే ఫ్రెషప్ అయ్యి వచ్చాను.

నేను ఫ్రెషప్ అయ్యి వచ్చాక, రా నాన్నా! ఎప్పుడు తిన్నావో ఏమో? అని వేడి వేడి అన్నం కూర వడ్డించింది. చాలా ఆకలిగా ఉన్నా తినాలనిపించలేదు. అమ్మ అడగనే అడిగింది ఏంటలా ఉన్నావు అని. ఏం లేదమ్మా, చిన్నప్పటి నుండి నాతో కలిసి చదువుకున్న రవి, సలీం, శేఖర్ నీకు తెలుసుగా! వాళ్ళు ఈ మధ్య కాలేజీకి కూడా రెగ్యులర్‌గా రావడం లేదు అన్నా. ఏమయింది వాళ్ళకు. చాలా మంచి పిల్లలయ్యా వాళ్ళు అంటూ, అవును నువ్వెందుకు అలా ఉన్నావు అది చెప్పు ముందు అంది. వాళ్ళు ముగ్గురూ క్యాంపస్‌లో సిగిరెట్ తాగుతూ కనిపించారమ్మ. వామ్మో, వాళ్ళతో కలిసి తిరగకు, దూరంగా ఉండు. ఏం మాయదారి రోగమో చదువుకొమ్మని పంపిస్తే, ఇలాంటివి అలవాటు చేసుకొని జీవితాన్ని నాశనం చేసుకుంటారు. నువ్వు జాగ్రత్త! వాళ్ళను కలవకు అంటూ కిచెన్‌లోకి వెళ్ళిపోయింది అమ్మ.

నా బాధంతా నేను నేర్చుకుంటానని భయం కాదు, వాళ్ళెందుకు ఇలా మారిపోయారన్నదే అమ్మకు చెప్పాలనుకున్నా చెప్పలేకపోయాను. వాళ్ళు మాములుగా సిగిరెట్ త్రాగుతున్నారను కోలేను. అదేదో డ్రగ్‌కు సంబంధించినదై ఉంటుంది. వాళ్ళు ఒకలాంటి మత్తులో ఉన్నారు. నేను చూశానన్న గమనమే వారికి లేదు.

వీరే కాదు ఎంతో మంది విద్యార్థులు బాగా చదువుకొని వృద్ధిలోకి రావలసిన తరుణంలో గాడి తప్పిపోతున్నారు. వారికి కావలసిన మాదకద్రవ్యాలు కొనడానికి దొంగతనాలు, హత్యలకు కూడా వెనుకాడడం లేదు. చీకటి పడితే చాలు కాలనీ చివర ఉన్న పొదల్లోకి ఎంతోమంది యువకులు బైకుల మీద వస్తుంటారు. అక్కడంతా గందరగోళంగా ఉంటుంది, సభ్యత లేని మాటలు, నవ్వులు ప్రక్కనున్న అపార్ట్‌మెంట్‌లోకి, అంటే మాకు కూడా వినిపిస్తుంటాయి. ఎవరూ ఏమీ పట్టించుకోరు. విద్యార్థులను అడ్డంపెట్టుకొని వాళ్ళ జీవితాలకు డ్రగ్స్ ఎరగా చూపి, చీకటి వ్యాపారం చేస్తూ... భావి భారత సమాజాన్ని భ్రష్టు పట్టిస్తున్న వారిని కసిదీర కొట్టి, కట్టి పడేయాలన్న కోపం, ఉద్రేకం కలిగాయి. వెంటనే ఆత్మ దేవుడు నీ తప్పులను క్షమించి, రక్షణ ఇవ్వక శిక్షించి ఉంటే ఏమై ఉండేవాడివి. నేను లోకాన్నెంతో ప్రేమించాను అన్నాడు. వెంటనే క్షమించమని అడిగాను.

కరోనా పుణ్యమా అంటూ పోర్నోగ్రఫీకి అలవాటు పడ్డ యువత, చుట్టూ ఉన్న లోకంతో పని లేకుండా రంగుల లోకంలో విహరిస్తూ, చూడరాని దృశ్యాలు చూస్తూ... వావి వరుసలు లేకుండా ప్రవర్తిస్తూ... మానవ మృగాలుగా తయ్యారయేవారు కొందరు. సిటీ కల్చర్ ప్రభావమేమో గానీ, అమ్మాయిలు అబ్బాయిలు కలిసి తిరగడం... తినడం... త్రాగడం అన్నీ మామూలే. వారికి ఆంక్షలు విధించేవారు కూడా కటుంబాల్లో కరువయ్యారు.

ఎంతో ఖరిదైన బైకులపైన తిరుగుతూ ఖరీదైన సెల్‌ఫోన్ వాడే వారే 'హీరో'. అడ్డు అదుపూ లేకుండా అధిక వేగంతో, భరించరాని శబ్దం చేస్తూ రోడ్ల మీద స్వైరవిహారంతో అర్థాంతరంగా ప్రాణాలు పోగొట్టుకొంటున్న వారు మరికొందరు.

వీళ్ళందరూ ఎవరికి వారు జీవితాలను పాడు చేసుకుంటూ... అర్థాంతరంగా ... ప్రాణాలు కోల్పోతూ ఉంటే నవసమాజం ఎలా నిర్మించబడుతుందయ్యా! దేవా! నేను దుర్వ్యసనాల బారిన పడకుండా, నా తోటి విద్యార్థులను నీ దగ్గరకు నడిపే భారం ఇవ్వయ్యా! క్యాంపస్‌ల్లో నీ సిలువ కాంతిని ప్రసరించనీ దేవా! అంటూ మౌనంగా కన్నీళ్ళతో రోదిస్తూ పడుకున్నా.

నా తోటి విద్యార్థుల కొరకు ప్రార్థన నేర్పుమయ్యా! ప్రార్థించి పనిచేసే సామర్థ్యాన్నివ్వయ్యా అంటూ మనసులో నెమ్మది కలిగేంత వరకు ప్రార్థిస్తునే ఉన్నా.

ఎప్పుడు వచ్చిందో గాని అమ్మ నేను పడుకున్నానేమోననుకొని, అయ్యో! పిచ్చి తండ్రి చిన్న విషయానికి ఎంతో దిగులుపడతాడు, ఆలోచించి ఆలోచించి అలసిపోతాడు. నా బిడ్డకు ధైర్యాన్నివ్వయ్యా యేసయ్యా అంటూ ఫ్యానేసి వెళ్ళింది. ●

వి.శ్యామలా కృపారావు, టీచర్ మరియు ఎ.జి.జోన్‌లో గ్రాడ్యుయేట్

✦✦✦✦✦✦✦✦

Report

# ELOISE EXCELLENCE PROGRAM


## (FOR GIRL STUDENTS AND YOUNG LADY GRADUATES)

Eloise Excellence Program was conducted on Zoom platform on 12th September for Girl students and young lady graduates. Around 175 members attended the meeting. North Telangana Region students and Single graduates led the singing. Sis. Jyothi Rajesh and Dr. Shobha Paul took sessions on UESI Vision and Mission. Few Students and Single graduates from all the regions shared their dreams about involving in the future UESI Ministry. Program was directed by Sis. Saraswathi, East Telangana Region. Small video presentation on Pioneering Lady Staff, UESI History and Online quiz helped to know the pioneering ministry details creatively. Many senior lady graduates and lady Staff also attended and encouraged the participants. We thank all the members who helped us in conducting the program. On thewhole, the program is successful in motivating the participants towards UESI Vision and Mission.

- Sis.Sucharitha, UESI-TS GMD Sec.



**Title** : Looking UP when Life Gets you DOWN
**Author** : Warren W. Wiersbe
**No.of Pages** : 173
**Publisher** : Word of Christ Ministries
**Price** : Rs.125/-




## "Tough times require A POWERFUL GOD"

Life is a gift from God and we must treasure it, protect it, and invest it. We may be able to postpone some decisions, but we can't postpone living. "Life is an action - not a thought". But if action is to be intelligent, it must begin with thought. The mind grows by taking in, but the heart grows by giving out. The most important question in life is not "Why do bad things happen to good people? But why are people here at all? What is the purpose of Life? Does anybody know? When Life falls apart, where is God? Does he care? Can he fix things? Does he really love us?". Unless we know the purpose of life, we can't determine what experiences are "Good" and what experiences are "bad". Warren W. Wiersbe shows that the answers to these big questions are available, reliable and encouraging.

When life falls apart, the important thing is that prayer puts us in touch with God and that means that His power is available to us as we struggle with the burdens of life. The purpose of prayer is not to get man's will done in heaven, but to get God's will done on earth. Jesus prayed "Father, if you are willing, take this cup from me; yet not my will, but yours be done" (Luke 22:42). Warren Wiersbe wants us to know that we are never alone and that the future is bright.

Warren W. Wiersbe is a former pastor of Moody church, compiler and a Author of more than 150 books, including '50 people every Christian should know', 'On earth as it is in Heaven', and 'On being a servant of God'.

**D. Sudhakar**, Staff Co.ordinator, Nalgonda

✦✦✦✦✦✦✦✦



## అభినందనలు

యుఇయస్ఐ-టీయస్ స్టాఫ్ బ్రదర్ నాగరాజు ఆగష్టు 30, 2021న సిస్టర్ శాంతితో పరిశుద్ధ వివాహంలో జతపరచబడినారు. వీరి కుటుంబం, పరిచర్య కొరకు ప్రార్థించండి. ప్రస్తుతం వీరు కామారెడ్డిలో ఉంటున్నారు.



# చేవెళ్ల

2008లో బ్రదర్ యేసుదాస్ చేవెళ్ళలో పరిచర్య చేయాలని ప్రేయర్ వాక్స్ చేసాడు. దాని తరువాత టీచర్స్ గోపాల్, సత్యం పరిచయమయ్యారు. బైబిల్ స్టడీస్ నిర్వహించినప్పుడు 30 మంది హాజరయ్యారు. 2010లో మినిస్ట్రీ మందగించింది. 2010లో ప్రార్థన చేసినప్పుడు 2011 ప్రేయర్ కాన్ఫరెన్స్‌లో బ్రదర్ యేసుదాసుతో దేవుడు మాట్లాడాడు. దాని తరువాత బ్రదర్ యేసుదాస్ కుటుంబం చేవెళ్ల నుండి శంకర్‌పల్లికి మారారు. అక్కడ బ్రదర్ మల్లిఖార్జున్ అనే గ్రాడ్యుయేటును పరిచర్యకు పరిచయం చేసారు. తరువాత బ్రదర్ దీవెన్ చెన్నై నుండి చేవెళ్లకు వచ్చాడు. చేవెళ్ల పూర్వ విద్యార్థులైన బ్రదర్స్ అనిల్, శ్రీనివాస్, పీటర్ మళ్ళీ పరిచర్యలో చేరారు. వారందరితో పరిచర్య తిరిగి పున:ప్రారంభించబడింది. బ్రదర్ దీవెన్, బ్రదర్ రాజులను మినిస్ట్రీకి పరిచయం చేసాడు. బ్రదర్ విజయ ప్రసాద్ స్టాఫ్‌గా ఉంటూ బైబిల్ స్టడీస్ తీసుకుంటూ మినిస్ట్రీ విషయంలో సహాయం చేసాడు. 2012 చివర్లో బ్రదర్ యేసుదాస్ కుటుంబం శంకర్‌పల్లి నుండి చేవెళ్లకు మారారు. బ్రదర్ మల్లిఖార్జున్ బ్రదర్ శ్రీకాంత్‌ను మినిస్ట్రీకి పరిచయం చేసాడు. 2011-12వ సం॥లో సింగిల్ గ్రాడ్యుయేట్ బ్రదర్ రామ్‌దాస్ రూమ్ ఓపెన్ రూమ్‌గా ఉండేది. చేవెళ్లలో స్టూడెంట్ బైబిల్ స్టడీస్, ఇజియఫ్ జరుగుతూ ఉండేవి. 2016-17లో బ్రదర్ శ్రీకాంత్ స్టూడెంట్ అయిన బ్రదర్ రాజేష్‌ను మినిస్ట్రీకి పరిచయం చేసాడు. 2019లో బ్రదర్ సునీల్ వాళ్ళ రూమ్‌లో ఒక ఇబియస్ జరిగేది. ప్రస్తుత పాండమిక్ పరిస్థితులలో విద్యార్థుల, గ్రాడ్యుయేట్స్ బైబిల్ స్టడీస్ ఆగిపోయాయి. ఇప్పుడు చేవెళ్లలో 2 ఫ్యామిలీస్, ఇద్దరు సింగిల్ గ్రాడ్యుయేట్స్ 1 విద్యార్థి ఉన్నారు.








**ప్రార్థనాంశాలు**

1. విద్యార్థుల, ఇజియఫ్ బైబిల్ స్టడీస్ తిరిగి మొదలగునట్లు
2. ఫామిలీస్ మినిస్ట్రీ విషయంలో చోరవ తీసుకొనునట్లు
3. బ్రదర్ రాజేష్ భవిష్యత్తు , బ్రదర్ రాజు వివాహం కొరకు
4. క్రొత్త పరిచయాల కొరకు

**బి.రామకృష్ణ,** స్టాఫ్, వికారాబాద్

# వికసించిన పుష్పం

– డి.అజయ్



ఆ రోజు సాయంత్రం వాతావరణం చాలా ఆహ్లాదకరంగా ఉంది. మనసులో ఏదో వెలితి దాగి ఉంది. అలా నెమ్మదిగా నడుస్తూ కాలేజ్ పక్కనే ఉన్న ఒక తోటలోకి వెళ్ళాను. అక్కడ వాతావరణం కాస్త హాయినిచ్చింది. అక్కడ ఉన్న పూలల్లో కొన్ని వాడిపోయి ఉన్నాయి. అందులో ఒక పువ్వును చేతిలోకి తీసుకున్నాను. దాన్ని చూసి నవ్వుకొని ఇలా అన్నాను. "ప్రభువా.! ఈ వాడిపోయిన పుష్పం ఈ తోటకి, అన్ని రకాలుగా పాడైపోయిన నేను మీకు అవసరమంటావా?" అని నెమ్మదిగా ముందుకు నడిచాను.

ఒక్కసారిగా నా కళ్ళముందు ఒక తెలియని గొప్ప వెలుగు కనిపించింది. కళ్ళు మూసి తెరిచేటంతలో నేను వేరొక ప్రదేశంలో ఉన్నాను. నా చుట్టూ ఒక అందమైన పూల తోట. ఇంతకు ముందు చూసిన దానిలో నేను లేను. కనుచూపు మేరలో ఎక్కడ చూసినా రంగురంగుల పూలు కనిపిస్తున్నాయి. బాగా పరిశీలిస్తే అదొక పూలతో వేసిన రాజమార్గంలా కనిపిస్తుంది. కాసేపు అంతా తిరిగాను మనసులో ఏదో తెలియని ఆనందం. కానీ కొంత దూరం వెళ్లిన వెంటనే నా ముందు కొన్ని పూలు కనబడ్డాయి. అవి కూడా వాడిపోయి ఉన్నాయి. వాటిని చూడగానే నన్ను నేనే చూసుకున్నట్లు తోచింది. నవ్వుకుని చుట్టూ చూశాను. నా వెనుకనే ఒక వయసు మళ్ళిన పెద్దాయన అలసిన దేహంతో, ప్రసన్నవదనంతో, పూల మొక్కలు నాటుతూ కనబడ్డాడు.

వెళ్లి అతనిని పలకరించాను. చిరునవ్వుతో బదులిచ్చాడు. ఆ ప్రశాంతమైన ముఖంలో చిరునవ్వుని చూడగానే ఏదో తెలియని కొత్త ఉత్తేజం వచ్చి మనసులో ఉన్న ఆవేదన మొత్తం తొలగిపోయింది. నేను అడిగాను "తాతా! ఇంత అందమైన తోటలో ఈ వాడిపోయిన పువ్వులు ఉండడం అవసరం అంటావా?" అని. ఆయన నవ్వుతూ "బిడ్డా.! నువ్వు చూస్తున్న ఈ తోట మొత్తం ఈ తోటలోని ప్రతి ఒక్క మొక్కని నేను నా ప్రాణం పెట్టి కొన్నాను. వీటిలో జీవం లేదు వీటివల్ల నాకు ఎటువంటి ఫలితం లేదు అని ఏ కారణంతో కూడా నేను వీటిని వదులుకోలేను. వీటిలో మార్పు వచ్చేంతవరకు కృషి చేస్తాను" అన్నాడు. నేను మళ్ళీ "మరి ఈ తోట అభివృద్ధి కోసం నీకు సహాయకులు ఎవరూ లేరా? ఒక్కడివే ఎన్నాళ్ళు కష్టపడుతూ ఉంటావు? ఇంత సేద్యం చేయడానికి ఎంత సమయం పడుతుందో తెలుసా?" అన్నాను.

ఆయన మళ్లీ అదే చిరునవ్వుతో "పని వారు లేరని పనిని మనం ఆపలేం కదా బాబు. జీవంలేని వీటికి జీవమిచ్చు వాడను నేనే" అన్నాడు. నేను "ఎలా?" అని అడిగాను.

ఆయన "ఈ చెట్లకు మారుమనస్సు అనే పాదు తవ్వి, ప్రేమ అనే ఎరువు వేసి, రక్షణ అనే కంచె నాటి, నిత్యజీవం అనే ఫలాలు కాయిస్తాను" అన్నాడు. నేను నవ్వి "అలా చేస్తే ఎదుగుతోందా? ఈ తోటను నా ప్రాణం పెట్టి కొన్నాను అన్నావ్, మరి దీని విలువ ఎంత?" అన్నాను.

అటు వైపు నుండి ఎటువంటి సమాధానం లేకపోయేసరికి నేను తిరిగి ఆయన వైపు చూసాను. అప్పుడు కనిపించింది ఒక దృశ్యం. ఆ దృశ్యం చూసిన వెంటనే నా హృదయం ద్రవించింది. అక్కడ ఆ పెద్దాయన తన రెండు అరచేతులలో గాయాలై రక్తం కారుతుండగా ఆ రక్త ధారలను చెట్లు మొదట్లో ధారగా పడేలా పోస్తున్నాడు. నా వైపు నవ్వుతూ చూస్తుండగా నేను ఒక మాట అడిగాను. ఇలా చేస్తే ఆ పూలలో జీవం వస్తుందా అని. దానికి ఆయన చిరునవ్వు మౌనమే సమాధానం అయింది.

వెంటనే నేను మళ్ళీ కళాశాల పక్కన ఉన్న తోటలోకి చేరిపోయాను. అసలు ఆ తోటకి ఎలా వెళ్ళానో, ఇక్కడికి ఎలా వచ్చానో నాకు తెలియదు. కానీ జరిగిందంతా ఇంకా జ్ఞాపకం ఉంది. జరిగిన సంగతిని తలుచుకుంటూ ఉండగా నా కన్నీరు ధారలుగా రావడం తెలుస్తుండగా నా చేతిలో చూశాను. ఆ తోటలో నేను వాడిపోయింది అనుకుని చేతిలోకి తీసుకున్న పువ్వు ఇప్పుడు వికసించి కనిపించింది. •


**డి.అజయ్,** ప్రైవేట్ కంపెనీలో మార్కెటింగ్ జాబ్ చేస్తున్నారు మరియు గ్రాడ్యుయేట్, మంచిర్యాల

* * * * * * * *

## వార్తలు

యూఎస్ ఓపెన్ 2021: పురుషుల సింగిల్స్‌లో పాతికేళ్ల రష్యన్ టెన్నిస్ స్టార్ డానిల్ మెద్వెదేవ్.. ప్రపంచ నెంబర్ వన్ జొకోవిచ్‌ను అలవోకగా ఓడించి కెరీర్‌లో తొలి గ్రాండ్‌స్లామ్ టోర్నీని కైవసం చేసుకున్నాడు. మరోవైపు మహిళల సింగిల్స్ టైటిల్‌ను పద్దెనిమిదేళ్ల బ్రిటన్ క్రీడాకారిణి ఎమ్మా రాదుకా దక్కించుకుని సంచలనం సృష్టించింది.

# అక్టోబర్ '21 పజిల్ - కొలొస్సయులకు (1-4 అధ్యాయాలు)




**నిలువు**

1. పౌలుతో చెరలో ఉన్న ముగ్గురిలో మొదటివారు
2. కొలస్సి సంఘస్తులకు పౌలు లేఖలో వందనం చెప్పవారిలో ఒకడు
3. ప్రతి మనుష్యుని ప్రత్యుత్తరమియ్యవలెనంటే, సంభాషణ రుచిగలదిగాను మరియు --------- ను ఉండాలి
4. భర్తలు భార్యలను నిష్ఠురపెట్టవద్దు! మరి ఏమీ చేయాలి?
6. జ్ఞానం కలగాలి అంటే ఏ స్వభావం ధరించాలి?
10. ఏ అధికారములో నుండి మనలను విడుదల చేసి, తాను ప్రేమించిన తన కుమారుని రాజ్యనివాసులుగా చేసెను? (క్రింద నుండి)
12. కుమారుని యందు విమోచనం అనగా
14. పరదేశియని-----------అని భేదం లేదు (క్రింద నుండి)
16. తన రాజ్య నివాసులను చేయుటకు తన కుమారునియందు ఏమి చేశాడు? (క్రింద నుండి)

**అడ్డం**

1. ఆయన ---------------------, ఆది సంభూతుడై యున్నాడు
5. యజమానులు ధర్మానుసారమైనది మాత్రమే కాకుండా తమ దాసుల యెడల ఏ విధమైనది చేయాలి? (కుడి నుండి)
7. తనకు హాని చేసెనని ఒకడనుకొనిన యెడల ఒకనినొకడు ఏమి చేసి క్షమించాలి?
8. పౌలుతో పాటు చెరలో ఉన్న సమీపజ్ఞాతి? (కుడి నుండి)
9. ఎపఫ్రా ఎటువంటి క్రీస్తు పరిచారకుడు?
11. కొలస్సి సంఘానికి తుకికుతో పాటు నమ్మకమైన ప్రియ సహోదరుని పంపుతున్నారు. అతడు ఎవరు? (కుడి నుండి)
13. ఇది లేదు కనుక అన్యాయం చేసిన వానికి తాను చేసిన అన్యాయం కొలది మరల లభించును.
15. మన హృదయంలో ఏలుచుండనియ్యవలసిన ఇది క్రీస్తు అనుగ్రహించునది.
17. భూమి మీదనున్న అవయవములలో మూడవది.
18. అపరాధములన్ని క్షమించి, ప్రధానులను, అధికారులను నిరాయుధులను చేసి దేని చేత జయోత్సవముతో వారిని పట్టి తెచ్చి, బాహాటముగా వేడుకకు కనుపరచెను (కుడి నుండి)
19. భార్యలు ఇలా ఉంటే ప్రభువును బట్టి ఇది యుక్తమైన కార్యం.


- వినోద నాగిరెడ్డి, ఫ్యాకల్టీ ఇన్ హిస్టరీ,
తారా ప్రభుత్వ కళాశాల (ఎ), సంగారెడ్డి


# సెప్టెంబర్ '21 పజిల్ - ఫిలిప్పీయులకు (1-4 అధ్యాయాలు)

**విజేతలు**

1. శ్రీలత బాలాజీ, హైయత్‌నగర్
2. వై. సంతోష ఇమ్మాన్యుయేల్, సంగారెడ్డి
3. కె.బాబు రావ్, అశ్వరావ్ పేట
4. అనుషా సైదా, హైదరాబాద్
5. యం.భాస్కర్, పెబ్బేర్
6. డి. భవాని, మంచిర్యాల
7. తాళారి. అఖిలా, సంగారెడ్డి

| | | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | 1 ఇ | | | | | | | | | | |
| | | | 2 కృ | త | జ్ఞ | తా | స్తు | తు | లు | | | | | |
| | | 3 లో | | రు | | | | | | | | | 4 జీ | |
| 5 బం | ధ | క | ము | ల | | | | | | | | | వ | |
| | | మం | | 6 కా | ర్య | సి | ద్ధి | క | లు | గ | జే | యు | వా | డు |
| | | దు | | ర్య | | | | | | | | | క్య | |
| | | జ్యో | | ము | | | | | 7 ద | యా | 8 ర | స | ము | ను |
| | | తు | | ల | | | | | | | క్ష | | | |
| | | ల | | 9 ను | 10 తో | కు | ణ | వ | | | ణా | | | |
| | | వ | | | ల | | | | | | ర్థ | | | |
| | | లె | | | ము | | | | | | ము | | | 11 ప |
| | | | | | 12 ల | యు | బ్రీ | హె | | | 13 గా | ని | క్తు | రి |
| | | | | | ఫ | | | | | | | | | శు |
| | | | | 14 అ | తి | శ్రే | ష్ఠ | మై | న | జ్ఞా | న | ము | | ద్ధు |
| | | | | | నీ | | | | | | | | | లు |

# TREASURER'S REPORT

## కోశాధికారి కలం నుండి.....

ప్రియమైన **యుఇయస్-టియస్** కుటుంబ సభ్యులకు ప్రభు క్రీస్తు నామంలో శుభములు.

కోశాధికారుల సమావేశం-2021, 25-26 సెప్టెంబర్ 2021. రెండు రోజుల పాటు జరిగిన ఈ సమావేశం యుఇయస్ఐ-టియస్ ప్రెసిడెంట్ బ్రదర్ యన్. సునీల్ కుమార్ పరిచయ పలుకులు, ప్రార్థనతో ప్రారంభమైంది. మొదటి రోజు సుమారు 90 మంది డెలిగేట్స్, రెండవ రోజు 70 మంది డెలిగేట్స్ హాజరయ్యారు. దేవుని కృపను బట్టి అన్ని సెషన్స్ మంచిగా జరిగాయి. హాజరైనవారందరు ఈ సెషన్స్ ద్వారా మేలు పొందారు. కోశాధికారి సమావేశం-2021 ను నిర్వహించడానికి సామర్థ్యాన్ని దయచేసిన దేవునికే సమస్త మహిమ, ఘనత.

"మీరు ప్రతి విషయములో, అనగా విశ్వాస మందును ఉపదేశమందును జ్ఞానమందును సమస్త జాగ్రత్త యందును మీకు మాయెడలనున్న ప్రేమయందును ఏలాగు అభివృద్ధిపొందుచున్నారో ఆలాగే మీరు ఈ కృపయందు కూడ అభివృద్ధిపొందునట్లు చూచుకొనుడి" (2 కొరింథీ 8:7).

ఈ సమావేశానికి 'గ్రో ఇన్ గ్రేషియస్ గివింగ్ – 2 కొరింథీ 8:7' (Grow in gracious giving) అనే అంశాన్ని కలిగియున్నాం. కీ నోట్, డివోషన్స్‌లో పౌలు, మాసిదోనియ సంఘస్తుల జీవితాల ద్వారా సవాలు చేయబడ్డారు. 1.కేవలం విశ్వాసులు ఇచ్చే కానుకల పట్ల కాక వారి జీవితాల పట్ల ఆసక్తి కలిగియుండాలి. 2.మాసిదోనియ సంఘం తమ సామర్థ్యం కంటే ఎక్కువ ఇచ్చింది. 3. పరిచర్య ద్వారా దేవునికి మనం ధనాన్ని మొదలగు వాటిని ఇవ్వచ్చు 4. ఇవ్వడం కూడా పరిచర్యయే 5. మనం పరిచర్యకు ఇవ్వడం అవశ్యకం.

"కాబట్టి నాకు కలిగినది యావత్తు మీ ఆత్మలకొరకు బహు సంతోషముగా వ్యయ పరచెదను; **నన్నును నేను వ్యయపరచుకొందును**" (2 కొరింథీ 8:15).

ఈ సమావేశానికి డెలిగేట్స్‌ను ప్రోత్సాహించిన ఎక్జిక్యూటివ్ కమిటీ, ఆఫీస్ బేరర్లందరికీ ధన్యవాదాలు. అలాగే వక్తలు బ్రదర్ యన్. సునీల్ కుమార్, బ్రదర్ స్టాన్లీ జోన్స్, బ్రదర్. కోదండరామ్, బ్రదర్. పి.జాన్ పాల్, బ్రదర్.అనిల్ దాసరి, బ్రదర్.రాపాక ప్రకాష్‌లకు కూడా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. కో-ఆర్డినేటర్ బ్రదర్ పాల్ దినకరన్, డైరెక్టర్ బ్రదర్ మోహన్ బాబు, అకౌంటెంట్ బ్రదర్ ప్రసన్నకు ధన్యవాదాలు.

సమావేశాన్ని ప్రణాళిక చేయుటకు సహాయపడినందుకు బ్రదర్. సుధీర్ గడ్డం, బ్రదర్ దాసరి రాజేష్, బ్రదర్ అనిల్ దాసరి, బ్రదర్ ఇ.జె మోజెస్ లకు ధన్యవాదాలు. ఈ సమావేశం కొరకు సమయం వెచ్చించి హాజరైన ప్రతి కోశాధికారికి ధన్యవాదాలు, ఈ సమావేశం మన హృదయాలను వెలిగించి, విశాలపరచిందని ఆశిస్తున్నాను. దేవుని మహిమార్థమై, విద్యార్థుల శ్రేయస్సు కొరకు ఈ అమూల్యమైన పరిచర్యను ముందుకు తీసుకువెళ్ళదాం.

**స్తుతించండి**

1. స్టాఫ్‌కు సకాలంలో 100% జీతములు ఇవ్వగలిన దానిని బట్టి
2. రాష్ట్ర కోశాధికారుల సమావేశం-2021 కలిగియుండుటను బట్టి
3. రాష్ట్ర కోశాధికారుల సమావేశానికి హాజరైనవారందరిని బట్టి

**ప్రార్థించండి**

1. ప్రస్తుతం ఉన్న లోటు రూ. 72,813/- తీర్చబడునట్లు
2. డిసెంబర్‌లో స్టాఫ్‌కు ఇచ్చే క్రిస్మస్ గిఫ్ట్ కొరకు
3. స్టడీ సెంటర్‌లో అంతర్గత రోడ్డులు, మిగిలిన పనుల కొరకు
4. మహేశ్వరం ప్రాపర్టీని అభివృద్ధి చేయుటకు కావలసిన రూ. 5 లక్షల కొరకు

ఇట్లు
క్రీస్తులో మీ సహోదరుడు
సురేష్ అర్జా

| UESI - TS MONTHLY REQUIREMENT - Rs. 8.7 Lacs | | | |
|---|---|---|---|
| Sep-21 | | | |
| **RECEIPTS** | **Rs.** | **Payments** | **Rs.** |
| General Contribution | 6,03,836.00 | Field Staff Salaries | 4,53,942.39 |
| Staff Support | 61,000 | Office Staff Salaries | 1,13,769.44 |
| Current month deficit(A) | 157.79 | Gratuity Fund | 15,046.00 |
| | | Audit Fee | 8,000.00 |
| | | Repairs and Maintenance | 30,235.00 |
| | | UESI | 25,000.00 |
| | | NEGF | 3,000.00 |
| | | Bihar State Support | 16,000.00 |
| **Total** | **6,64,993.79** | **Total** | **6,64,993.79** |
| | | | - |
| Contribution towards deficit (C) | 27,500.42 | Current month deficit(A) | 157.79 |
| **Current deficit (A+B-C)** | **72,813.18** | **Previous months deficit** | **1,00,155.81** |
| | | | |
| **Total** | **1,00,313.60** | **Total** | **1,00,313.60** |
| | | | |
| **OTHER FUNDS** | | | |
| **INCOME** | **Rs.** | **EXPENDITURE** | **Rs.** |
| UESI (Support from EGF's) | 2,13,420.00 | UESI | 2,13,420.00 |



# అత్తరు బుడ్డీలం మేము

నువ్వు దినమంతా చేతులు చాపినా
చెడు మార్గాన
విజయతీరాలకు వేగంగా పరుగెత్తే
లోబడని ప్రజలం మేము

నీ ప్రేమ చేత విమోచించబడినా
మా పాప దాహాన్ని తీర్చుకోడానికి
పక్షిరాజు వలె పైకెగిరే
అవిధేయ సమూహం మేము

సంఘాల్లో పరిమళించే వాసనలమే కానీ
సమాజంలో దుర్గంధాన్ని వెదజల్లే
అత్తరు బుడ్డీలం మేము

నిన్ను వెంబడిస్తున్నామంటూనే
లోకానికి దాసోహమై
ఆరిపోతున్న వెలుగు దివ్వెలం మేము

నిత్యజీవాన్ని అనుభవిస్తూ కూడా
నిత్యం నటించే
వేషధారుల బృందం మేము

జగత్తు పునాది వేయబడకమునుపే
ఎన్నుకోబడిననూ
జల్సాల జీవితంలో
క్రీస్తును మరచిన క్రైస్తవులం మేము

- డా.శంకర్ బాబు, సంగారెడ్డి

Edited Printed and Published by Mr. Dasari Rajesh for UESI-TS Publication Trust,
H. No: 6 - 68/36, Jangampet Village, Jinnaram Mandal, Sangareddy District, Pin-502319
Printed at Marvellous Printers, Nallakunta, Hyderabad.